మంచిమాట

కడుపు నిండిన వాడికి పెట్టిన అన్నం
సముద్రంలో కురిసిన వర్షం
ధనవంతుడుకి ఇచ్చిన బహుమానం
పగలు వెలుగుతున్న దీపం
బంధనాలులేని బంధం
అసమర్థులతో వ్యాపారం
హద్దులు లేని స్నేహం
నిజాయితీ లేని ప్రేమ
వ్యర్థం వ్యర్థం వ్యర్థం

నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 33 మంగళవారం, అక్టోబర్ 28, 2025 , పేజీలు - 12 వెల : 2/-

# రైతులకు నష్టం జరగకుండా పంటలను కొనుగోలు చేయాలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి వర్ష సూచన దృష్ట్యా రైతులకు నష్టం కలగ కుండా పంటలు కొనుగోలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికా రులను ఆదేశించారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం ఆదేశాలతో మంత్రు లు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. పంటల కొనుగోళ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను దృశ్య మాధ్య మం ద్వారా వారికి వివరించనున్నారు.రైతులు తేమ శాతం దృష్టి లో పెట్టుకోవాలి : పత్తి అమ్మకాల విషయ ంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో ఉంచుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. 12 శాతానికంటే ఎక్కువగా తేమ ఉంటే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో వరుసగా కురుస్తున్న వర్షాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఎక్కడ ఏ సమయంలో వర్షం పడుతుందో తెలియక గందరగోళానికి గురవుతున్నారు. కొద్దిసేపు ఎండ కొద్దిసేపు వాన కురవడంతో రైతులకు ఏం చేయాలో తెలియని



పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నోటికాడికి వచ్చిన పంట మొత్తం నీటి పాలవుతుండడంతో ముఖ్యంగా పత్తి, వరి సాగుచేస్తున్న రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.పండిన పత్తి మొలకెత్తే స్థితిలో : హనుమకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా వాణిజ్య పంటగా పిలువబడే పత్తిని అత్యధిక విస్తీర్ణంలో సాగుచేశారు. జూన్ నెలలో పత్తి విత్తనాలు పెట్టిన రైతులకు సరైన వర్షాలు రాకపోవడంతో రెండు మూడు సార్లు విత్తనాలను వేశారు. రాత్రి, పగలు కష్టపడి కలుపు తీసి, ఎరువ ులు వేసి, పూర్తి పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చే సమయంలో భారీ వర్షాలు పత్తి రైతులను కొలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. వరుస వానలకు పత్తి మొక్కలపైనే పత్తి తడిసి ముద్దవుతుంది. రంగు మారి, చేనుపైనే మొలకలెత్తే పరిస్థితి ఏర్పడింది.నాణ్యత పేరుతో కొర్రీలు పెడుతున్నారు : కష్టపడి పండించిన పంట తీరా చేతికి వచ్చే సమయానికి వర్షాలు రైతులకు తీవ్ర నష్టంతో పాటు కన్నీళ్లను మిగులుస్తున్నాయి. పండిన కొద్దిపాటి పంటను తీసుకుందామంటే వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని రైతులు చెబుతున్నారు. ఎలాగో అలా పత్తిని తీసి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే తేమ, నాణ్యత పేరుతో కొర్రీలు పెట్టి క్వింటాలుకు సుమారు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు తమ బాధను వెలిబుచ్చుతున్నారు. ఒక్కో ఎకరానికి సుమారు రూ. 50 వేల చొప్పున పెట్టుబడి పెట్టామని కనీసం ప్రస్తుతం అదీ కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చిరంజీవి డీప్‌ఫేక్ కేసు సీపీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్:** మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసుపై విచారణ చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీపీఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని



అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.మెగాస్టార్ చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టను సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

# మైనారిటీలను కాంగ్రెస్ మోసం చేసింది

**హైదరాబాద్, అక్టోబర్ 27:** రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేట ఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బడ్జెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు.హైడ్రా గురించి



రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని. ఇది కాంగ్రెస్-బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారని ఫైర్ అయ్యారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి.. పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు.

# పీవీ సింధు కీలక నిర్ణయం



భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పీవీ సింధు కీలక నిర్ణయం తీసుకుంది. 2025 సీజన్‌ను ముందుగానే ముగిస్తున్నట్లు వెల్లడించింది. గాయం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోమవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. గత రెండు నెలలుగా సింధు కీలక టోర్నీలకు దూరంగానే ఉంది. ఆర్కిటిక్ ఓపెన్, డెన్మార్క్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ వంటి మేజర్ టోర్నీలను మిస్ అయింది. ఆఖరి సారిగా చైనా మాస్టర్స్ సూపర్ 750 టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్‌కు చేరిన సింధు.. ఆ తర్వాత పాదానికి గాయం కావడంతో ఆటకు దూరంగానే ఉంది. 2025 సీజన్‌ను ముందుగానే ముగించాలని నిర్ణయించుకుని.. సోషల్ మీడియా వేదికగా పీవీ సింధు స్పందించింది. 'మడిమ గాయం నుంచి నేను ఇంకా కోలుకోలేదు. అథ్లెట్ల కెరీర్‌లో గాయాలు కూడా ఓ భాగం. ఈ విషయాన్ని అంత తేలికగా అంగీకరించలేం కానీ ఇదే వాస్తవం. క్రీడాకారుల సామర్థ్యం, ఓపికను గాయాలు పరీక్షిస్తూ ఉంటాయి.

# తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

**హైదరాబాద్, అక్టోబరు27:** ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరు ద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నా యా లను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యాని ంచారు. (సోమవారం) రాష్ట్ర సచివాలయ ంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికా రులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు మంత్రి ఉత్తమ్.



సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ.1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికం గా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నా మని పేర్కొన్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెళ్లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్‌హౌస్ 30 మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగం తగ్గి, నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర కేబినెట్ ముందుకు ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ప్రణాళిక తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు సాగునీటిని, హైదరాబాద్‌కి తాగునీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.

# రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి హరీశ్ రావుకు లేదు

**హైదరాబాద్, అక్టోబర్ 27:** బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి హరీశ్ రావుకు లేదని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లను ఆదుకునే బాధ్యత తమదని చెప్పారు. కేబినెట్ పై హరీశ్ రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను హరీష్ రావు బంద్ చేయాలని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో



కంటోన్మెంట్ ఫలితాలు రిపీట్ కాబోతున్నాయని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుం దన్నారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే కనీసం రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని.. ఆటో కార్మికులకు ఇస్తానన్న హామీలు నెరవేరుస్తారని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 12000 ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలను ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొత్తం ఆటో కార్మికులకు రెండు సంవత్సరాల బాకీ చెల్లించినా రూ. 1500 కోట్లు అవుతుందని చెప్పారు. రూ. 3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ. 3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయన్నారు. హైదరాబాద్ లోని ఎర్రగడ్డ గోకుల్ థియేటర్ నుండి తెలంగాణ భవన్ వరకు హరీశ్ ఆటోలో ప్రయాణించి మాట్లాడారు.

# ఒక్కో కుటుంబానికి రూ. 3 వేల సాయం సీఎం చంద్రబాబు కీలక ఆదేశం

**అమరావతి, అక్టోబర్ 27:** మొంథా తుపాను కారణంగా పునరావాస కేంద్రాలకు తరలించిన ఒక్కో కుటుంబానికి రూ. 3 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని జిల్లా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అలాగే ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని సూచించారు. మొంథా తుపాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతిలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే వారి కోసం వైద్య శిబిరాలను సైతం ఏర్పాటు చేయాలని చెప్పారు. అదే విధంగా జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనే విధంగా చేపట్టే కార్యాచరణ ఒక రోల్ మోడల్‌గా ఉండాలని అధికారులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూడాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా బాధ్యత తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాల్లో తుపాన్ రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదేని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వాలంటీర్లుగా వచ్చే వారిని సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచన చేశారు.

# మొంథా తుపాన్ సీఎం చంద్రబాబుకు ప్రధాని ఫోన్



**అమరావతి, అక్టోబర్ 27:** మొంథా తుపాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోడీఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి నారా లోకేష్‌కసీఎం సూచించారు.ఇక మొంథా తుపాన్ ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుపాన్‌పై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుపాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మరోవైపు ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుపాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి. రేపు రాత్రికి తుపాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# బీఆర్ఎస్‌పై ఎన్నికల ఆర్వోకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీలు



**హైదరాబాద్ అక్టోబర్ 27:** బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టిలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. ఆధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగం చేసినట్టే.. ఇప్పుడు కూడా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ పొంగనాలు కొడుతున్నారాని ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుందని.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిజాయితీగా ఎన్నికల్లో గెలిస్తే హర్షిస్తామని.. బీఆర్ఎస్ నేతలు సునీత మంచి కోసం పని చేయాలన్నారు.కేసీఆర్ గురించి మాట్లా డితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోం దని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. 'ఎన్నికలను ఆదర్శంగా నిర్వహించాలని మేం ప్రయత్నిస్తున్నాం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘి ంచడం సరికాదు. చర్చిలలో ప్రచారం చేయడం తప్పు. పోల్ స్లిప్స్ పంచితే చర్యలు తీసుకోవాల్సిందే. జూబ్లీహిల్స్ ప్రజలు నవీ న్ యాదవ్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నారు. దొంగ దారి లో గెలిస్తే చర్యలు తప్పకుండా ఉంటాయి' అని హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్లను కాంగ్రెస్ మోసం చేసింది: కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 27:** కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్లు సమస్యలతో సతమతమవుతూ మరింత దిగజారారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి తెలంగాణ భవన్ వరకు సోమవారం ఆటోలో ఆయన ప్రయాణించారు. తెలంగాణ భవన్ కి చేరుకొని ఆ తర్వాత అక్కడ జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశంలో ప్రసంగించారు. ఆటో డ్రైవర్ల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ.. వారికి తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లపై కాంగ్రెస్ తీరును వ్యతిరేకిస్తూ ఈరోజు భారత రాష్ట్ర సమితి నేతలంతా హైదరాబాద్ నగరంలో ఆటోలో ప్రయాణించి ఆటో డ్రైవర్ల కష్టాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.ఆటోలో ప్రయాణించిన కేటీఆర్.. డ్రైవర్ మష్రత్ అలీతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీని తానే స్వయంగా తీసుకువెళ్లానని డ్రైవర్ అలీ తెలిపారు. ఆ తర్వాత తనకు ఉన్న రెండు ఆటోలు అమ్ముకొని ఇప్పుడు డ్రైవర్‌గా కూలీ పని చేస్తున్నట్లు తెలిపారు. డ్రైవర్ అలీ పరిస్థితిపై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లను మోసం చేసిందని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీగా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలయ్యేలా రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు భారీగా రౌడీషీటర్లు బైండోవర్




**హైదరాబాద్, అక్టోబర్ 27:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక మరి కొద్ది రోజుల్లో జరగనుంది. ఈ నేపథ్యంలో నగర పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్‌తో సహా మరో 100 మంది రౌడీషీటర్లను పోలీసులు బైండోవర్ చేశారు. అయితే బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 74 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు.ఇక మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న శ్రీశైలం యాదవ్‌తోపాటు అతడి సోదరుడు రమేశ్ యాదవ్‌తో సహా 19 మంది రౌడీ షీటర్లను పోలీసులు బైండోవర్ చేశారు. ఈ ఉప ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల జరుగుతున్న అసెంబ్లీ పరిధిలోని రౌడీ షీటర్లపై పోలీసులు నిఘాను పెంచారు. అయితే ఈ ఉప ఎన్నికల వేళ.. వీరిపై కేసులు నమోదు అయితే మాత్రం పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు.బైండోవర్ అంటే.సాధారణంగా ఎన్నికల సమయంలో బైండోవర్ పదం వినిపిస్తుంది. పాత నేరస్థులు, రౌడీ షీటర్లను బైండోవర్ చేస్తారు. అంటే.. ఒక వ్యక్తి వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావించినా, అతడి చర్యలు అనుమానాస్పదంగా ఉన్నా.. ఆ వ్యక్తిని తహసీల్దార్ లేదా ఆర్డీవో ఎదుట పోలీసులు హాజరుపరుస్తారు. బాండ్ పేపర్‌పై ఆ వ్యక్తితో చట్ట వ్యతిరేక పనులు చర్యలు చేపట్టబోమని లిఖిత పూర్వకంగా హామీ తీసుకొని సొంతపూచి కత్తుపై విడుదల చేస్తారు. బైండోవర్‌ను బాండ్ ఫర్ గుడ్ బిహేవియర్ అంటారు. బైండోవర్ అయిన వ్యక్తి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే 24 గంటల్లో అరెస్ట్ చేస్తారు. అతడిపై ఐపీసీ 107, 108, 109, 110 సెక్షన్ల కింద బైండోవర్ కేసులు నమోదు చేస్తారు. బైండోవర్ సమయంలో వ్యక్తులు రాసిచ్చిన పత్రాలు కొన్ని నెలల వరకు పోలీసుల వద్ద ఉంటాయి.ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులను బరిలో దింపాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెలువడనున్నాయి.

# బావా, బామ్మర్దుల నస భరించలేకున్నా'ర్



**హైదరాబాద్, అక్టోబర్ 27:** బావ, బామ్మర్దుల నస భరించాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రజలకు పట్టిందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్న పదేళ్లు బందిపోట్ల లాగా దోచుకున్నారని ఆయన విమర్శించారు. 'బీఆర్ఎస్ నాయకులు ఇంత దిగజారి మాట్లాడతారా? బీఆర్ఎస్ మంత్రులకు సెల్ఫ్ రెస్పెక్ట్ లేకుండే. బీఆర్ఎస్ మంత్రుల్లో వెన్నెముక ఎవరికీ లేకుండే. ముఖ్యమంత్రిపై ఎక్కువ మాట్లాడే దరిద్రులను హెచ్చరిస్తున్నా. ఆటో కార్మికులు చనిపోయిన రోజు బీఆర్ఎస్ నేతలు ఎక్కడ ఉన్నారు? మంత్రి వర్గాన్ని కించపరిచిన వారిపై కార్యాచరణ ప్రకటిస్తాం.' అంటూ అద్దంకి తిట్లదండకం అందుకున్నారు.తెలంగాణ ఉద్యమంలో పారిపోయిన హరీశ్.. ఇప్పుడు అడ్లూరిని చూసి పారిపోయారని అద్దంకి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు అమ్మపాలు తాగి రొమ్ము గుద్దే రకం అంటూ ఆరోపించారు. సొంత మనిషి కవిత.. తనకి అన్యాయం జరిగిందని చెప్పినా పట్టించుకోవడం లేదని అద్దంకి అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ను ప్రజలు గెలిపించడం.. తెలంగాణను దోచుకోవడానికి బీఆర్ఎస్ పార్టీకి లైసెన్స్ ఇచ్చినట్టు అయింది అని అద్దంకి తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇక, క్రియాశీల రాజకీయాలకు వస్తాడో లేదో తెలియదంటూ కూడా కామెంట్ చేశారు అద్దంకి.

# ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలి



**కరీంనగర్ , అక్టోబరు27 :** రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. (సోమవారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్.రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అని ఫైర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు బండి సంజయ్ కుమార్.నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజ గజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయిపటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# గీత కార్మికుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లు కేటాయించాలి



**తుంగతుర్తి, అక్టోబర్ 27 :** కల్లు గీత వృత్తిపై ఆధారపడి దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్న గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం 'గీతన్న బంధు' ప్రకటించి కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎలుగూరి గోవిందు డిమాండ్ చేశారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు మద్దెల నరసయ్య ఆధ్వర్యంలో జిల్లా నాలుగవ మహా సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుళ జాతి కంపెనీల లిక్కర్, శీతల పానీయాల ఉత్పత్తుల దాటికి తట్టుకోలేక కల్లు అమ్మకాలు పడిపోయాయని, ఫలిత ంగా గీత వృత్తిలో ఉపాధి దొరకక బ్రతుకుతెరువు కోసం ఇతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆసరా పెన్షన్లు, ఎక్స్‌గ్రేషియాతో సరిపెట్టకుండా ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ కు ప్రభుత్వం రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని, 560 జీఓ అమలు చేసేంత వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం గీత కార్మికులు ర్యాలీ నిర్వహించి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, తుంగతుర్తి మండల అధ్యక్షుడు నరసయ్య గౌడ్ తణుకు సైదులు గౌడ్, ఆకుల రమేశ్, చిర్ర నరేశ్, గౌడ సంఘం నాయకులు తునికి సాయిలు, బుర్ర శ్రీనివాస్, గుండగాని అంజయ్య, గడ్డం ఉప్పలయ్య, సూదగాని రాజయ్య, మారగాని వెంకటయ్య, మల్లయ్య గౌడ్, ఉప్పలయ్య గౌడ్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో మజ్లిస్, బీజేపీ మధ్యే పోటీ




**హైదరాబాద్, అక్టోబర్ 27:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో బీజేపీ స్పీడ్ పెంచింది. (సోమవారం) స్టేట్ ఆఫీస్‌లో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ సీటును ఎలాగైనా దక్కించుకోవాలని రామ్‌చందర్ రావు నేతృత్వంలో బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. అయితే నగరంలోని కార్పొరేటర్లు, పార్టీ క్యాడర్‌ను ప్రచారంలోకి దింపాలని సమావేశంలో బీజేపీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు కిషన్ రెడ్డి వరుసగా ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో మజ్లిస్, బీజేపీకి మధ్యే పోటీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు బీజేపీకి వేయకుంటే మజ్లిస్ సీట్లు 8 అవుతాయని పేర్కొన్నారు. మజ్లిస్‌ను ఆపాలంటే బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. ప్రజల్లో బీజేపీని గెలిపించాలనే ఆలోచన ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 2028లో జరిగే సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలిచేందుకు జూబ్లీహిల్స్ నాంది కావాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్‌కు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమీ లేదని ఆరోపించారు.అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు నామినేషన్ల పర్వం ముగియడంతో.. పార్టీల అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో అధికార బీఆర్ఎస్.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ కూడా విస్తృత ప్రచారానికి సిద్ధం అయింది. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పోలింగ్.. 14న కౌంటింగ్ జరగనున్న విషయం తెలిసిందే.

# హరీష్‌ను రమ్మంటే వారిని పంపుతామంటారా



**హైదరాబాద్, అక్టోబర్ 27:** అధికారపక్షం, ప్రధాన ప్రతిపక్షం సవాళ్లు ప్రతిసవాళ్లతో తెలంగాణలో రాజకీయం ఒక్కసారిగా వేడక్కింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా అంటూ మాజీ మంత్రి హరీష్‌రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. (సోమవారం) అంబేద్కర్ విగ్రహం వద్దకు వస్తే చర్చిద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. అయితే ఇదే విషయంపై మంత్రి అడ్లూరికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నేతలు ఛాలెంజ్ చేశారు. చర్చకు రావాలని పట్టుబడ్డారు.ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. సవాలు విసిరితే హరీష్ రావు తోక ముడిచి పారిపోయారంటూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు బండారాన్ని వాళ్ళ మరదలు కవితనే బయటపెడుతోందన్నారు. హరీష్ రావు చర్చకు వస్తే వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నానని మంత్రి స్పష్టం చేశారు. అయితే హరీష్‌ను చర్చకు రమ్మంటే మాజీ ఎమ్మెల్యేలను పంపుతా అంటారా అంటూ మండిపడ్డారు. కేసీఆర్‌ను హరీష్ రావు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం చేశారని ఆరోపించారు. హరీష్ రావు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని. హరీష్ మాట్లాడిన మాటలు నిరూపించగలరా అని ప్రశ్నించారు. హరీష్ రావు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మంత్రులు బందిపోటు దొంగలంటూ వ్యాఖ్యలు చేశారు. అబద్దాన్ని పది సార్లు చెప్తే నిజమవు తుందని హరీష్ అనుకుంటున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.మా నాయకుడు వస్తాడు: హరీష్మ రోవైపు హరీష్‌రావు కూడా దీనిపై స్పందిస్తూ.. మంత్రి అడ్లూరితో చర్చకు తమ నాయకుడు కొప్పుల ఈశ్వర్ వస్తారన్నారు. కొప్పుల ఈశ్వర్ తో చర్చకు కాంగ్రెస్ నేతలు చర్చకు రెడీగా ఉండాలన్నారు. కేబినెట్‌లో మంత్రుల పంచాయితీలు జరిగాయని అన్ని మీడియాలో కూడా వచ్చిందని తెలిపారు. కేబినెట్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు ఒకరిపై ఒకరు దూషించుకున్నారన్న తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని వెల్లడించారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకోవటానికే ఆటోలో ప్రయాణం అని మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు




**మునుగోడు, అక్టోబర్ 27 :** మధ్యాహ్న భోజనం పథకంలో పని చేస్తున్న కార్మికులకు పెండింగు బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) నల్లగొండ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, సిఐటియూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మునుగోడు మండల కేంద్రం ఎర్ర గోపాల్ మీటింగ్ హాల్‌లో నీరుడు రాజ్యలక్ష్మి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్న కార్మికులకు పాఠశాలల ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఎలాంటి బిల్లులు, వేతనాలు అందలేదని, దసరా పండగ రోజు కూడా తమ కుటుంబాలను పస్తులించిన పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో కార్తీక దీపోత్సవం



**చర్చ, అశ్వారావుపేట:**కార్తీక మాసం అనగానే ప్రతి ఒక్కరికి గుర్తుకు వచ్చేది శివ నామస్మరణ. ఈ మాసంలో శైవ క్షేత్రాలన్ని దీపాలంకరణతో, ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటాయి. కార్తీక మాసం తొలి సోమవారాన్ని పురస్కరించుకుని దమ్మపేట మండలం లచ్చాపురం కాలనీలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామదండు వ్యవస్థాపక అధ్యక్షులు కాసారపు వెంకటరమణ మాట్లాడుతూ దీపోత్సవానికి సహాయ సహకారాలు అందించిన అత్తిలి సుబ్బారావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరెన్నో నిర్వహించుకోవాలని భక్తులను కోరారు. కార్తీకమాసంలో గ్రామాల్లో ఎటువంటి పూజ కార్యక్రమాలకు నోచుకోని ఆలయాలను ఎంపిక చేసుకుని, అక్కడ ఇలాంటి భక్తియుత కార్యక్రమాలు చేపట్టి ఆలయాలకు పునరుజ్జీవం కల్పించడంతోపాటు అందరిలో భక్తిశ్రద్ధలు పెంపొందించే విధంగా కృషి చేయాలని కోరారు.

## విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన జూనియర్ కళాశాల నిర్మాణం

**- రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్**





**చర్చ:- కరీంనగర్. పెద్దపల్లి జిల్లా** గోదావరిఖని, అక్టోబర్ 27 విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన జూనియర్ కళాశాల నిర్మాణం చేపడతామని రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం గోదావరిఖనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, స్థానిక విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ జూనియర్ కళాశాల త్వరితగతిన నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట లోని డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**- భారత కమ్యునిస్టు పార్టీ మండల కార్యవర్గ సభ్యులు - ప్రవీణ్**






**కుత్బుల్లాపూర్ అక్టోబర్27(చర్చ):** జగద్గిరిగుట్ట హెచ్.ఎం.టి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. నిత్యం గుట్ట నుండి షాపూర్ వరకు వేలాది వాహనాలు తిరుగుతుంటాయి, చుట్టూ పక్కల బస్తీల్లో వేల కుటుంబాలు నివాసముంటున్నాయి. రోజు పలు బస్తుల్లోంచి చెత్త సేకరించిన వాహనాలు ఇక్కడకు వచ్చి చేతను డంప్ చేసే సమయంలో రాంకీ యాజమాన్యం , మున్సిపల్ అధికారుల అశ్రద్ధ వల్ల నిత్యం అక్కడ ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. అదే విధంగా చేత సేకరణ వాహనదారులు రోడ్లపై చేతను వేసి వెళ్ళడం వల్ల స్థానికంగా విపరీతమైన వాసన , దోమల బెడద వల్ల స్థానిక ప్రజలకు డెంగ్యూ,మలేరియా లాంటి వైరల్ జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నేడు ప్రజలకు గుదిబండలా మారిందని ప్రజలు వాపోతున్నారు.ఎవరైనా మర్చిపోయి రోడ్డు పైన చెత్త వేస్తే ఫైన్ వేసే అధికారులు ఇప్పుడు చెత్త సేకరణ వాహనాలు రాంగ్ రూట్లో ఆపిన చేతను రోడ్లపై వేసినా ప్రజలకు ఇబ్బందులు కలిగించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దేనికి సంకేతం అని విమర్శించారు.ఇకనైనా అధికారులు, యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సుడా చైర్మన్



**చర్చ :- కరీంనగర్** ఉదయం బిగినింగ్ బ్రేక్ లో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి దంపతులు కూడా సుడా చైర్మన్ కుటుంబంతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్నారు.హుజురాబాద్ కాంగ్రెస్ నాయకుడు దొంత రమేష్ కూడా పాల్గొన్నాడు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే నా ప్రాధాన్యం: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**- గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రజలతో భేటీ**





**చర్చ, అశ్వారావుపేట:** ప్రజా సమస్యల పరిష్కారానికే తన తొలి ప్రాధాన్యమని, అందుకే నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటున్నానని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను ఒకొక్కరుగా వివరించగా, ఎమ్మెల్యే శ్రద్ధగా విని వాటి పరిష్కారం కోసం వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. తాగునీరు, విద్యుత్, హౌసింగ్, రహదారులు, పింఛన్లు, ఉపాధి హామీ పనులు, రేషన్ కార్డులు, ఆరోగ్య సదుపాయాలు, పోడు భూములు, ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక అంశాలపై ప్రజలు తమ కష్టాలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రతి ఒక్క సమస్యపై ఎమ్మెల్యే వెంటనే ప్రతిస్పందిస్తూ ప్రజలు నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్నారని, అందుకే ప్రతి సమస్య నా బాధ్యతగా భావించి పరిష్కారించే వరకు కృషి చేస్తానన్నారు. సమస్యలపై అధికారులను ఫోన్‌లో సంప్రదించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే తీసుకున్న చొరవతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# మంచి టీమ్ మా ప్యానల్ ను ఆశీర్వదించండి

**కరీంనగర్.**

స్మార్ట్ అర్బన్ బ్యాంకు గా తీర్చిదిద్దుతాం
ఎన్నికలు ఆపినోల్లే మళ్లీ ఓట్లు
అడగడం విచిత్రంగా ఉంది.
వారికి బ్యాంక్ అభివృద్ధిపై
ధ్యాసనే పెట్టలేదు.
మా ప్యానల్ అభ్యర్థులకు అవకాశం కల్పించండి
బ్యాంకు ను లాభాల బాట పట్టిస్తాం.
అరన్ బ్యాంక్ అభివృద్ధిలో
మా తండ్రి జగపతిరావు పాత్ర కీలకం..
నాలుగుసార్లు సొంతంగా
ప్యానల్ ను గెలిపించారు .
చిన్న అవినీతి మరక అంటకుండా
మెరుగైన సేవలందిస్తాం.
బ్యాంకును డిజిటలైజేషన్ చేస్తాము.
ఖాతాదారులకు రక్షణగా నిలుస్తాం.




కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు. కరీంనగర్.ప్యానల్ అభ్యర్థుల గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రచారం.వాకర్స్, వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశంగతంలో అర్బన్ బ్యాంకు పాలకవర్గంలో పని చేసిన వారే అవినీతి వ్యవహారాలపై ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకొని ఎన్నికలు ఆపి మళ్లీ కొత్తగా తమకు ఓట్లు వేయాలని కోరడం విచిత్రంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నిజాయితీగా నీతిమంతంగా సేవలందించేందుకు ముందుకు వచ్చిన మంచి టీమ్ మా ప్యానల్ అభ్యర్థులకు అర్బన్ బ్యాంక్ ఓటర్లు, వాకర్సు వివిధ సంఘాల ప్రతినిధులు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు.సోమవారం ఉదయం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి వెలిచాల రాజేందర్ రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్సు, వివిధ సంఘాల ప్రతినిధులతో పాటు పలువురుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ ప్యానల్ అభ్యర్థుల నిబద్ధత నమ్మకము ఆలోచన తీరు వ్యవహార శైలి అన్ని గమనించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు వారికి సూచించారు. తమ ప్యానెల్ గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారికి రాజేందర్ రావు వివరించారు. పాత పాలకవర్గ సభ్యులను కాకుండా మంచి టీం సభ్యుల గల మా ప్యానెల్ ను అర్బన్ బ్యాంక్ ఓటర్లు ఆదరించాలన్నారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా అర్బన్ బ్యాంకు ఎన్నికలు జరగలేదన్నారు. గతంలో పాలక వర్గంలో పనిచేసిన వారే అవినీతి వ్యవహారాలపై ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుని కోర్టులో కేసు వేసి ఎన్నికలు జరగకుండా చేశారని ఆరోపించారు. మళ్లీ ఏమి ఎరగనట్టు మేమే నీతిమంతులం మంటూ ముందుకొచ్చి అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో మళ్ళీ వారే ఓట్లు అడగడం విచిత్రంగా ఉందని రాజేంద్రరావు పేర్కొన్నారు. మంచి టీమ్ తమ ప్యానల్ అభ్యర్థులను ఖాతాదారులు సభ్యులు ఓట్లు వేసి గెలిపించాలనీ, ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడాలని విజ్ఞప్తి చేశారు. అర్బన్ బ్యాంకులో చిన్న అవినీతి మరక అంటకుండా సేవలందిస్తామనీ, లాభాపేక్ష.. రాజకీయ ప్రమేయం లేకుండా ఖాతాదారులకు అత్యుత్తమ సేవలందించి స్మార్ట్ అర్బన్ బ్యాంకు గా తీర్చిదిద్దుతామని రాజేంద్రరావు హామీ ఇచ్చారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధిలో మా తండ్రి మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే జగపతిరావు గణనీయమైన పాత్ర ఉందన్నారు. నాలుగు సార్లు సొంతంగా ప్యానల్ ఏర్పాటు చేసి గెలిపించుకున్న ఘనత జగపతిరావుకే దక్కుతుందన్నారు. అర్బన్ బ్యాంకు చైర్మన్ గా రెండుసార్లు ముద్దసాని కనకయ్య, ఒకసారి బొమ్మరాతి రాజేశం మరొకసారి డి శంకర్ కు అవకాశం కల్పించారని తెలిపారు. అర్బన్ బ్యాంకు ను అభివృద్ధి చేసేందుకు తాపత్రయం తమకు ఉందనీ, ఆ అవకాశం అర్బన్ బ్యాంకు ఓటర్లు ఇవ్వాలని రాజేంద్ర రావు కోరారు. నిబద్ధత నిజాయితీతో పాలకవర్గంతో పని చేయించి తెలంగాణలోనే ఉత్తమ అర్బన్ బ్యాంకు గా తయారు చేస్తామని అగ్రగామిగా నిలుపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి మాజీ కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆకుల ఉదయ్, అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్

**పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన**

**విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన**

**సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి**



**చర్చ:- కరీంనగర్. పెద్దపల్లి జిల్లా**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,గారు ముఖ్య అతిథిగా పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్ ., పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు.విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలో ని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందరేగా సీపీ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్లు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం క ృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి. తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల ద ృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ , కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్ , ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్,షీ టీమ్స్ ఎస్ ఐ లు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**- మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**
**- విద్యార్థులతో కూర్చొని పలు అంశాలపై చర్చ**
**- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**
**- తంగళ్లపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**





**చర్చ:- కరీంనగర్. రాజన్న సిరిసిల్ల**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని లిఫోటో సింథసిస్‌లిపై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.సందర్శనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

- రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి
- విధులకు గైర్హాజరైన ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీ
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
- నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ





**చర్చ:- కరీంనగర్. రాజన్న సిరిసిల్ల**
సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం లోని నేరెళ్ల పీహెచ్ సీ ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువుపై ఆరా తీశారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్, సూపర్వైజర్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఇక్కడ నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

- మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు
నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
- ఐడీఓసీలో4 మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా





**చర్చ:- కరీంనగర్. రాజన్న సిరిసిల**
మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహిoచామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహిoచగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయిoచామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం కరీంనగర్ రూరల్ పోలీసుల ఓపెన్ హౌజ్

- పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన
- సైబర్ నేరాల తీరుపై వివరణ





**చర్చ :- కరీంనగర్**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం జరిగింది.విద్యార్థులకు చట్టాలపై అవగాహన పెంచేందుకు వివిధ పాఠశాలల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజా రక్షణ, భద్రతకు సంబందించిన పోలీసు చట్టాల గురించి సమగ్రంగా వివరించడం జరిగింది. అలాగే పోలీసు విధులు, షీ టీమ్స్, భరోసా సెంటర్ల ద్వారా అందిస్తున్న సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్ ల ఏర్పాటు, ట్రాఫిక్ నిబంధనల గురించి, సైబర్ నేరాల గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ నేరాల కట్టడికి, సైబర్ క్రిమినల్స్ ను పట్టుకునేందుకు పోలీసు విభాగం సాంకేతికతను అందిపుచ్చుకుని తీసుకుంటున్న చొరవ గురించి వివరించాము. షీ టీమ్స్, భరోసా కేంద్రాల.నిర్వహణ, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థుల్లో అవగాహన పెంచాము. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా భాగంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. నేరస్థులను పట్టుకోవడానికే కాకుండా పోలీసులు సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో తలమునకలు అవుతారన్నారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నా మని సీఐ వివరించారు. పోలీస్ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ఓపెన్ హౌజ్ ప్రోగ్రాం చేపట్టామన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు పోలీసులు చేస్తున్న శ్రమ అంతాఇంతా కాదన్నారు. విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి సమగ్రంగా వివరించారు. అదేవిదంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అనుమానిత నంబర్ల నుంచి కాల్స్ వస్తే అప్రమత్తంగా వ్యవహరించాలని నిరంజన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐతోపాటు సైబర్ క్రైమ్ బృందం మరియు ఎస్ఐ నరేష్ కుమార్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ యొక్క మహిళ మరియు పురుషుల సిబ్బందితో యుక్తంగా పాలొన్నారు.నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ రూరల్

# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

- ఈనెల 30వ తేదీన జరిగే డిగ్రీ.పీజీ ,ఇంజనీరింగ్, యూనివర్సిటీల రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్





**చర్చ:- కరీంనగర్**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మంకమ్మతోట లోని జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, యాజమాన్యాలకు రావాల్సిన బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిందిగా బంద్ కార్యక్రమం నిర్వహించబోతున్నాం అని తెలియచేశారు. గత ఆరు సంవత్సరాలుగా బకాయిలు పెండింగ్లో ఉన్నావని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేస్తారని హామీ ఇచ్చి ప్రస్తుతం హామీని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డిగ్రీ అండ్ పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, ప్రభుత్వ యూనివర్సిటీల కళాశాలలు ఎస్ఎఫ్ఐ నిర్వహించే రాష్ట్ర విద్యా సంస్థల బంద్ ను మద్దతు తెలుపవలసిందిగా యజమాన్యాయలను విద్యార్థిని,విద్యార్థులను ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని,విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని దీని ద్వారా చదువులకు విద్యార్థులు దూరమయ్యే స్థితి వస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వాగ్దానాల ప్రభుత్వంగా మాత్రమే మిగిలిపోతుందని హామీలను నెరవేర్చడంలో ఎక్కడ కూడా కనబడడం లేదని విద్యార్థులు , యువత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లకు మాత్రమే అవసరం వస్తారా అని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ రాక చదువులు సందిగ్ధంలో ఉంటే మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా వందలాది కోట్లు ఇస్తాను సారంగా ఖర్చు పెట్టుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఈ బంద్ ద్వారా అయిన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల మరియు కళాశాల యజమాన్యుల బాధల్ని కష్టాల్ని చూసి వారికి రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వారు కోరారు రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని లక్షలాది విద్యార్థులుగా ముట్టడిస్తాం అని వారు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్,జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్,ఆకాష్,జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, రాకేష్, నాయకులు నరేష్,సన్నీ,రఘు తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ



**చర్చ, అశ్వారావుపేట:**అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యాప్తంగా పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు 1136 పలుగులు, 2272 గమేళాలు, ఇతర పనిముట్లను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై కూలీలకు సామాగ్రి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో ఉపాధి హామీ కార్మికుల పాత్ర అపారమైందన్నారు. వారికి అవసరమైన పనిముట్లు అందించడం ద్వారా పనిలో వేగం, నాణ్యత పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ శ్రామికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. కార్మికులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు తెలియజేయగా, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, మండల రెవిన్యూ అధికారి, మున్సిపల్ అధికారులు, మండల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ కూలిలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారే




**చర్చ, అశ్వారావుపేట:**అశ్వారావుపేట నుండి వేలేరుపాడు వరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బస్ సర్వీసును సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపురం, పెద్దవాగు ప్రాజెక్ట్, గుమ్మడవెల్లి, కొత్తూరు, గ్రామాలను కలుపుకుపోయేలా వేలేరుపాడు వరకు ప్రయాణం చేయుటకు ప్రయాణికుల సౌకర్యం మేరకు కొత్త సర్వీస్ ప్రారంభించినట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్న వేలేరుపాడు రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రాలో విలీనం కావడం ఆ రహదారిలో ఉన్న బస్ను నిలుపుదల చేశారు. కాని అశ్వారావుపేట నుండి కొత్తూరు వరకు ప్రజలు రావణా వ్యవస్థ లేక పడుతున్న ఇబ్బందులను ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే జారే దృష్టికి తీసుకెళ్లాడటంతో స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ డిపో మేనేజర్ సునీతతో మాట్లాడి కొత్త బస్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఆర్టీసీ సిబ్బంది అశ్వారావుపేట మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన భవ్యశ్రీని సన్మానించిన ఎమ్మెల్యే



**చర్చ, అశ్వారావుపేట:**అశ్వారావుపేట పట్టణానికి చెందిన కేశిబోయిన వీరాంజనేయులు, రమాదేవి దంపతుల కుమార్తె భవ్యశ్రీ లక్ష్మి చదరంగంలో ప్రతిభ కనబరిచి నేషనల్ స్థాయికి ఎంపికైన సందర్భంగా ఆమెను అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవ్యశ్రీ లాంటి ప్రతిభావంతులు తమ ప్రాంతానికి చెందిన విద్యార్థి కావడం ఎంతో గర్వకారణం అన్నారు. నేషనల్ స్థాయి పోటీలకు స్పాన్సర్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రోత్సాహకంగా రూ.5 వేలు అందించి, చదరంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాను అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో భవ్యశ్రీ కుటుంబ సభ్యులు,స్నేహితులు,నాయకులు, పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల దారిద్ర్య చీకటిని చీల్చిన శ్రీనన్న

- పొంగులేటి శ్రీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి



**భద్రాద్రి కొత్తగూడెం, చర్చ బ్యూరో**నేడు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించాలని కొత్తగూడెం ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వివరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తు నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన నాయకుడు రాష్ట్ర ప్రజలందరికీ శీనన్నగా వాళ్ల మనసులో చెరగని ముద్ర వేసిన మన శీనన్న నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఉండాలని పుట్టినరోజును కాంట్రాక్ట్ కార్మికుల సమక్షంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు ఓబీ ప్రాజెక్టు సెక్రెటరీ జెట్టి మోహన్, అసిస్టెంట్ సెక్రటరీ బూరుగు సతీష్, వాడపల్లి రమేష్ బాబు, మాద శ్రీనివాస్, తిరుపతి, షరీఫ్ గంగారం తదితర కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

**- ఆహ్వానించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**



చర్చ, మణుగూరు:మండల పరిధిలోని పగిడేరు గ్రామం నందు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలో రైతులకు ఋణ మాఫీ, వరి పండించిన రైతులకు రూ.500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5లక్షల నుండి 10 లక్షలకు పెంపు, మహిళా సంఘాలకు రుణాలు, గ్యాస్ సబ్సిడీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు లాంటి మహోత్తరమైన పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మాజీ సర్పంచ్ తాటి బిక్షం, మాజీ సర్పంచ్ సావిత్రి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, గుండగాని నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ భవన్ నిర్మాణానికి భూమిపూజ



చర్చ, అశ్వాపురం:మండల కేంద్రంలోగల చింతిర్యాల క్రాస్ రోడ్డు నందు మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు నేతృత్వంలో ఆదివాసీలందరు సమిష్టిగా నిర్మించబోతున్న ఆదివాసీ భవన్‌కు సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ జి.అశోక్ హాజరై భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆదివాసిలందరు ఐక్యంగా ఏర్పడి జేఏసీ తరుపున ఆదివాసీ భవనం ఏర్పాటు చేసుకోవటం హర్షించతగ్గ విషయమన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి రాబోయే తరానికి ఆదర్శం కావాలని కోరారు. జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆదివాసీ భవనం నిర్మించాలనేది ఆదివాసీల కల అని, దానికి ఈ రోజు బీజం పడి భూమి పూజ కార్యక్రమం చేపట్టటం సంతోషంగా ఉందన్నారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ఆదివాసీ ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు, వ్యాపారవేత్తలకు, యావత్ మండల ఆదివాసీ ప్రజానీకానికి మండల జేఏసీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, పెసా అధ్యక్షులు చాప ముత్తయ్య, మాజీ ఎంపిటిసి తాటి పూజిత, తుడుందెబ్బ జిల్లా ప్రచారం కార్యదర్శి తంగేళ్ల భద్రయ్య, అధ్యక్షులు తెల్లం శ్రీను, జేఏసీ సభ్యులు బొర్ర శ్రీను, కోర్స దుర్గారావు, కాలేటి నరసింహారావు, పర్షిక సూరిబాబు, తాటి నాని, బండ్ల తిరుమలయ్య, తాటి భద్రయ్య, చింత వెంకటేష్, ఇర్ప లక్ష్మణ్, మోహన్ రావు, కుంజా రామరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే





చర్చ, సత్తుపల్లి:మండల కేంద్రంలో గల ప్రభుత్వాసుపత్రిని శాసనసభ్యులు మట్ట రాగమయి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుల హాజరు పట్టికను పరిశీలించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించి, రోగుల పట్ల ప్రేమతో నడుచుకోవాలని సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. నిర్మాణ దశలో ఉన్న వంద పడకల ఆసుపత్రిని పరిశీలించి, ఆసుపత్రి పనులు పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం



చర్చ, మణుగూరు:మండల పరిధిలోని వాసవి నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న 40 వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాసవి నగర్ ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు పడకూడదని రూ.30 లక్షలు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ రామారావు, ఏఈ రామారావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, పీడబ్ల్యూఈఎస్ అరుంధతి, డి బ్రహ్మదేవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, 14 టైర్ ప్రెసిడెంట్ దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి. అదనపు కలెక్టర్ డి.వేణు

**- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**






చర్చ:- కరీంనగర్. పెద్దపల్లి
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన మంథని లక్ష్మి అలియాస్ సంధ్య లొంగిపోయిన నక్సలైట్ పునరావాసం క్రింద జీవనోపాధి కోసం కుక్కల గూడూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 309 లో 5 ఎకరాల భూమి కేటాయించి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన భోజరాజు తన బాగోగులు పట్టించుకోకుండా ఇంటిలో నుండి గెంటేసిన తన కుమారుడు శ్రీధర్ పై తల్లిదండ్రులు వృద్ధులు పోషణ సంక్షేమ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చిత్తడిగా ఉందని, అందులో నుండి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని, అక్కడ చిత్తడి లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో గ్రామ పరిపాలనాధికారి

**రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడిన వైనం**











చర్చ, అశ్వారావుపేట:నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ శాఖలలో ఏసీబీ అధికారులు దాడులు జరుపుతున్నప్పటికి అధికారుల తీరు మాత్రం మారడంలేదు. ఇటీవలే రవాణా శాఖ చెక్‌పోస్టుల మీద దాడి చేసిన విషయం మరువక ముందే ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంపై ఏసీబీ ఆధ్వర్యంలో దాడిచేయగా అవినీతి అధికారిని పట్టుబడటం సంచలనంగా మారింది. ములకలపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ పరిపాలనాధికారిగా (వీఏఓ)గా పని చేస్తున్న బానోత్ శ్రీనివాస్ నాయక్ ఒక రైతు వద్ద నుండి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హాం డెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే.. ములకలపల్లి మండలంలోని వేముకుంట గ్రామానికి చెందిన రైతు తన వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన విషయంలో రెవిన్యూ గ్రామ పరిపాలనాధికారి శ్రీనివాస్ నాయక్ లంచం డిమాండ్ చేశాడు. రైతు ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు చెప్పారు. వీఏఓ శ్రీనివాస్ నాయక్ భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి రైతు నుండి ఏకంగా రూ.60 వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శ్రీనివాస్ నాయక్ ఇప్పటికే రూ.30 వేలు లంచం ఫోన్ పే ద్వారా తీసుకున్నాడు. సోమవారం మిగిలిన పైకంలో రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంలో పై అధికారుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో కూడా ఏసీబీ అధికారులు తమ విచారణను కొనసాగిస్తున్నారు. లంచం తీసుకుంటూ వీఏఓ పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అవినీతికి పాల్పడిన గ్రామ పరిపాలనాధికారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు చట్టపరంగా చేయాల్సిన పనులకు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులను సంప్రదించాలని, లేదా ట్రోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ తెలిపారు.

# పారిశుద్ధ్యంపై పట్టింపు లేని ప్రజా ప్రతినిధులు, పని చేయని అధికారులు

**- రాష్ట్ర పన్నుల సహాయ కమిషనర్ కార్యాలయం ముందు చెత్తకుప్ప**
**- కార్లలో కాదు కాలి నడకన తిరగండి**









భద్రాద్రి కొత్తగూడెం, 27 అక్టోబర్ చర్చ బ్యూరో
కొత్తగూడెం శాసనసభ్యులు నివాస మండలం అయిన చుంచుపల్లి మండలం పారిశుద్ధానికి పదుల మైళ్ళ దూరంలో ఉంది. నంద తండా, చుంచుపల్లి, విద్యానగర్ రాంనగర్, బాబు క్యాంప్ పంచాయతీలకు ఆనుకుని ఉన్న హైవే రోడ్డు చెత్తకుప్పలతో, మలవిసర్జనలతో, మురికిగుంటలతో నిండి ఉన్నది. నందా తండా పంచాయితీ లో వాడుక నీటిని మెయిన్ రోడ్ల మీదికి వదిలేస్తున్నారు. వాహనాలు నిలిపి హైవే రోడ్లను సగం వరకు ఆక్రమిస్తున్నారు. కొత్త డ్రైనేజీల నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్న, మట్టి మాత్రం సగం రోడ్లను ఆక్రమించి బైకుల మీద ప్రయాణం చేసే వారి కళ్ళలో, నోటిలో పడుతున్నది. వీధులను ఆక్రమించి దాడులకు పాల్పడుతున్న వీధి కుక్కలు మరోపక్క. చుంచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఈరి నగర్ మెయిన్ రోడ్డు మీద చెత్త కుప్పలు. విద్యానగర్ పంచాయతీ మెయిన్ రోడ్డు మీద గల రాష్ట్ర పన్నుల సహాయ కమిషన్ ప్రభుత్వ కార్యాలయం గేటు ముందే చెత్తకుప్పలు. రాంనగర్ గ్రామపంచాయతీలో రోడ్లమీదకి ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు. స్కూల్ కు వెళ్లే దారులన్ని నీటి గుంటలతో నిండి ఉన్నాయి. కారణం ఇంటి ముందు ఉండే డ్రైనేజీ మీద ర్యాంపులు నిర్మించి వాటిని కడుగుతూ ఆ నీటిని రోడ్లమీదకి వదులుతున్నారు. ఎస్ ఆర్ డి జి స్కూల్ బయట ప్రాంగణంలో చెత్తతోపాటు బీరు సీసాలు కూడా దర్శనమిస్తున్నాయి. చాలాసార్లు కంప్లైంట్ చేసిన ఎటువంటి పట్టింపు లేదని యాజమాన్యం జవాబు ఇచ్చింది. బాబు క్యాంప్ పంచాయతీ పరిధిలో గల మెయిన్ రోడ్డు కుళ్ళిన కూరగాయలతో, చెత్తతో సగం రోడ్డు మాత్రమే దర్శనమిస్తుంది. హౌసింగ్ బోర్డ్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు గల నేషనల్ హైవే రోడ్ రెండు వైపులా సగం మట్టితో, సగం షాపులతో దర్శనమిస్తుంది. ఏజెన్సీ ప్రాంతాలలో పర్మిషన్ లేకుండా కట్టిన షాపింగ్ మాల్స్ కూడా కడిగిన నీళ్ళని మెయిన్ రోడ్డు మీదకి వదులుతాయి. ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ ఎగ్జాస్ట్ ఫ్యాన్లు నిర్మించి ఆ మసాలాల ఘాటును కూడా మెయిన్ రోడ్ల మీదికి వదిలేస్తారు. ఆ మసాలాల ఘాటు కళ్ళలో పడి ఆక్సిడెంట్లు అయ్యే అవకాశాలు కూడా ఎక్కువ. షాపింగ్ మాల్స్ ముందు ఎటువంటి ట్రాఫిక్ నియంత్రణ ఉండదు. వాహనాలు ఎక్కడ నిలుపుకున్న, షాపులు ఎక్కడ నిర్మించిన ఎటువంటి పట్టింపులు అధికారులకు ఉండవు. డ్రైనేజీలను, రోడ్లను ఆక్రమించి షాపులు నిర్మించిన వారి వద్ద పన్ను వసూలు చేసుకుంటారు. ఫిర్యాదులు చేయకుండానే కనిపిస్తున్న సమస్యలు ఇవి. సినీ తారలు సైతం డెంగ్యూ వ్యాధికి జాగ్రత్తలు చెబుతూ ఇంట్లో, వీధిలో, షాపుల దగ్గర ఎక్కడ నిలుచున్న దోమల దాడులు ఎక్కువ ఉన్నాయి. మురిగిగుంటలు లేకుండా చూసుకోవాలి. శరీరం కనిపించకుండా దుస్తులు ధరించండి డెంగ్యూ వ్యాధి నివారణకు అదొక్కటే మార్గమని క్యాంపైనింగ్ చేస్తుంటే, మండల అధికారులకు శానిటైజేషన్ ఊసే లేదు. కార్లలో కాకుండా కాళ్ల మీద తిరిగితే గాని సామాన్యుడి ఇబ్బందులు అర్థం కావు. ఉన్నతాధికారులైన డిపిఓ, కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల మీటింగ్లకు, ప్రెస్ మీట్ లకే పరిమితం కాకుండా పారిశుద్ధ్యం మీద దృష్టి పెట్టాలి. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలి.మురికి నీటిని మెయిన్ రోడ్ల మీదికి వదిలే షాపులకు జరిమానాలు విధించాలి. బ్లీచింగ్, దోమల మందు వంటి శానిటైజేషన్ పనులు త్వరగా చేపట్టాలి. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి: మాజీ ఎమ్మెల్యే మెచ్చా



చర్చ, అశ్వారావుపేట:నియోజకవర్గంలో ఏ రహదారిపై ప్రయాణం చేయాలన్నా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపుమేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ములకలపల్లి మండల కేంద్రంలో నాయకులందరితో కలిసి గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చెయ్యలేదనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి జరగలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేసిన రోడ్లు తప్ప కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు కూడా వేసిన దాఖలాలు లేవని విమర్శించారు. వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడుతాయని, కాని వాటిని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వనికి ఉందన్నారు. ఇటీవలే జగన్నాధపురం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక తమ సొంత ఖర్చులతో గ్రామం వరకు గుంతలు పూడ్చుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ మంత్రులు వాటాలు పంచుకోవడం పక్కన పెట్టి వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మొదటి కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు






**చర్చ, అశ్వారావుపేట:** కార్తీక మాసం అంటేనే పరమశివునికి ఎంతో ప్రీతిపాత్రమైనది. ఈ మాసం మొత్తం శివునికై భక్తులు ప్రత్యేకమైన పూజలు చేస్తుంటారు. ఈ సమయంలో శైవ క్షేత్రాలు అన్ని కూడా శివన్నామస్మరణతో మారుమోగిపోతుంటాయి. ఈ మాసంలో శివుని ప్రార్థిస్తే అన్ని కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా అశ్వారావుపేట మండలంలోని శైవ క్షేత్రాలన్ని భక్తులతో కిక్కిరిశాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు కార్తీక స్నానమాచరించి దేవాలయాల్లో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. గంగాజలం, బెల్లం, పాలు, తేనే, నెయ్యి, పండ్ల రసాలతో శివలింగానికి అభిషేకాలు చేస్తూ భక్తి భావంతో శివార్చన చేశారు. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. కార్తీక మాసం ప్రారంభం అయ్యాక మొదటి సోమవారం కావడంతో శివయ్య దర్శనానికి దేవాలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. భక్తులకు ఇబ్బంది కలగకుండా దర్శనం త్వరగా జరిగే విధంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

# మా ప్రాణాలను కాపాడండి



**చర్చ, సత్తుపల్లి:** మా ప్రాణాలు కాపాడండి తహశీల్దార్ సాబ్ అంటూ సోమవారం వేంసూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్ మాణిక్ రావుకు మండల పరిధిలోని కుంచపర్తి గ్రామానికి చెందిన చిరు వ్యాపారి వనమా శ్రీనివాసరావు విన్నవించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తన ఇంటి పక్కన నివసించే వారు స్నానం చేసిన వ్యర్థ నీటిని నేరుగా బయటకు వదులుతున్నారని, దీంతో ఆ నీరు తమ ఇంటి ముందు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, ఫలితంగా విషజ్వరాల భారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిగా పంచాయతీ కార్యదర్శికు విన్నవించినా ఫలితం లేదని, మొక్కుబడిగా నోటీసు ఇచ్చారని, దానివల్ల ఎటువంటి ఉపయోగం లేదని చెప్పారు. ఇప్పటికైనా స్పందించి తమ ప్రాణాలను కాపాడాలని శ్రీనివాసరావు తహశీల్దార్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా, మండల ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీను, సీనియర్ నాయకులు కొణిజర్ల రాంబాబు, మర్లపాడు నాయకులు యశోద, హరి రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, కిన్నెర మారేష్, ఉయ్యూరు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా




**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా**



**చర్చ :- కరీంనగర్** మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించారు. మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాస రావు, ఎక్సైజ్ సీఐలు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.ద

# బీఆర్ఎస్ డ్రామాలు ప్రజలు నమ్మరు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య**

**చర్చ, అశ్వాపురం:** సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని గంటకొక్క అర్థంపర్థం లేని పోస్టులు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న డ్రామాలు ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెట్టే పోస్టులు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, వారు దిగిపోయే నాటికి నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి ఎలా ఉందో ప్రజలకు గుర్తులేదనుకోవడం వారి అవివేకం అన్నారు. నేడు వారు చేసే సెల్ఫీ సెట్టింగులు వారి సెల్ఫ్‌గోల్ కాబోతుందని, దొంగే దొంగ దొంగ అన్న చందంగా బీఆర్ఎస్ నాయకుల చేష్టలు ఉన్నాయన్నారు. ప్రతి పథకానికి ఒక రేటు ఫిక్స్ చేసి పాలించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదని ఎద్దేవా చేశారు. నిజాయితీగా, నిబద్ధతగా కులమత వర్గ భేదం లేకుండా పాలిస్తున్న ప్రజాప్రభుత్వాన్ని వేలెత్తి చూపే అర్హత బీఆర్ఎస్‌కు లేదన్నారు. గుంతలు పడిన రోడ్ల మరమ్మతులకు టెండర్లు పిలవడం జరిగిందని, కొన్ని రోడ్లకు కాంట్రాక్ట్ అగ్రిమెంట్లు కూడా



అయ్యాయని, తుఫానుల కారణంగా పనులు ఆలస్యమవుతున్న విషయం వాస్తవమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఊసా అనిల్ కుమార్, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, తూము వీర రాఘవులు, కొండబత్తుల ఉపేందర్, చెంచల రాము, బచ్చు వెంకటరమణ, కొండలరావు, ఆవుల రవి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, పగడాల రామిరెడ్డి, ఏకాంబరం, గొల్లపల్లి నరేష్, శశికాంత్, విజయ్, షారుక్, ప్రదీప్, నాయకులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన రోడ్లపై బీఆర్ఎస్ భారీ ర్యాలీ

**- ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన రేగా**



**చర్చ, మణుగూరు:** మణుగూరులో ధ్వంసమైన రహదారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు నేతృత్వం వహించగా, అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రారంభమైన నినాదాలతో కొనసాగింది. అనంతరం రేగా కాంతారావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా రహదారుల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రోడ్లకు మరమ్మతులు చేయకపోతే బీటీపీఎస్‌కు ఒక్క లారీని కూడా తిరగనివ్వమని హెచ్చరించారు. సింగరేణి, బీటీపీఎస్, ఐటీసీ వంటి పెద్ద సంస్థలు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నిధులు ఇస్తున్నప్పటికీ అవి ఎక్కడకు వెళ్తున్నాయో తెలియడంలేదన్నారు. ప్రజాపాలన చతికలపడిందని, రైతు చనిపోతే బీమా లేదు, రుణమాఫీ లేదు, పెన్షన్ లేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ వెనక్కి తగ్గదని, రోడ్లు బాగుపడే వరకు పోరాటం ఆగదన్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ అధికారులను ఇంటికి పిలిపించుకుని అవమానిస్తారా?

**తక్షణమే సీఎం విచారణ జరిపించాలి**

**ఆ మంత్రులను బర్తరఫ్ చేయాల్సిందే**

**రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి**

**రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే పట్టింపు లేదా?**

**పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు?**

**తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా?**

**ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలున్నారు**

**మహిళలు కాంగ్రెస్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు**

**నెలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పింది**

**యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపండి**

**రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలి**

**కరీంనగర్ లో రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**సర్దార్ వల్లభాయిపటేల్ 150 ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపు**

**ప్రతి ఒక్కరూ సర్దార్ పటేల్ చరిత్ర తెలుసుకోవాలని విజ్ఞప్తి**

**"సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్" పోస్టర్ ను విడుదల చేసిన కేంద్ర మంత్రి**



**చర్చ :- కరీంనగర్**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. అలాంటి మంత్రులను కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంఐఎంకు చెందిన రౌడీషీటర్లు పోలీసులను చంపినా, హత్యాయత్నం చేసే స్థాయికి పెట్రేగి పోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందన్నారు. జూబ్లీహిల్స్ లో ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి రావాలంటే యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్న నేపత్యంలో ఈరోజు కరీంనగర్ లోని మేరా యువ భారత్ కార్యాలయంలో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయిపటేల్ జన్మించి ఈనెల 31 నాటికి 150 ఏళ్లు. సర్దార్ వల్లభాయి పటేల్ ఆనాడు దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేశారు. భారత్ తోనే కాదు... తెలంగాణతోనూ ఉన్న అనుబంధం గురించి ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం కూడా ఉంది. పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది. ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్‌ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట అనేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించింది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి పాదయాత్రలు చేయాలని సంకల్పించింది. సర్దార్ పటేల్ జన్మస్థలమైన కరంసాద్ నుండి స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (కేవాడియా) వరకు మొత్తం 152 కి.మీ.ల మేరకు జాతీయ పాద యాత్ర (నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 వరకు) నిర్వహిస్తారు. ప్రధానమంత్రి మోదీ ఒకరోజు జాతీయ పాదయాత్రలో పాల్గొంటారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో "సర్దార్‌ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట జరిగే పాదయాత్రలో నేనూ పాల్గొంటాను. సర్దార్ పటేల్ ఈ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని మీడియాను, సోషల్ మీడియా వారియర్స్ ను కోరుతున్నా.రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను రాత్రి పూట ఇండ్లకు, ఆఫీసులకు పిలిపించుకుని వేధిస్తున్నరని ఆరోపణలు వస్తున్నాయి. పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. కష్టపడి చదువుకుని ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్న మహిళలను గౌరవించాల్సింది పోయి అవమానించేలా వ్యవహరించడం సరికాదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విచారణ జరిపించి నివేదిక తెప్పించుకోవాలి. బాధ్యులైన మంత్రులను బర్త్ రఫ్ చేయాలి. ఇప్పటికే కాంగ్రెస్ పాలన అంటేనే మహిళలు అసహ్యించుకునే పరిస్థితి ఉంది. అవినీతి, అరాచకాలు జరుగుతున్నాయి. ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారు. ముఖ్యంగా మహిళలకు ప్రతినెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మోసం చేశారు. వీటికి తోడు శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నాయి. సాక్షాత్తు పోలీసులపై దాడులు చేస్తున్నరు. మొన్న నిజామాబాద్ లో మజ్లిస్ రౌడీషీటర్ కానిస్టేబుల్ ను చంపేశారు. నిన్న హైదరాబాద్ నడిబొడ్డున డీసీపీ చైతన్య, కానిస్టేబుల్ పై ఎంఐఎం రౌడీషీటర్ దాడి చేసి హత్యాయత్నం చేసినా దిక్కు లేదు. గోరక్షులపై కాల్పులు జరిపి చంపేందుకు యత్నిస్తున్నారు. మేం బాధితులకు అండగా వెళ్లి పోలీసులను పరామర్శిస్తే... మజ్లిస్ నేతలు మాత్రం రౌడీషీటర్లను పరామర్శిస్తూ వారికి కొమ్ము కాస్తున్నారు. ఎంఐఎం ఓట్ల కోసం జూబ్లీహిల్స్ లో గెలవడానికి ఆ పార్టీ కాళ్లు మొక్కుతున్నరు. ఆనాడు బీఆర్ఎస్ కూడా ఎన్నికల్లో గెలిచేందుకు కాళ్లు మొక్కిన దుస్థితి. ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడల్లా ఎంఐఎంను పెంచి పోషిస్తున్నాయే శాంతి భద్రతలు పట్టడం లేదు. అందుకే ఆ పార్టీ ల కోసం ఒవైసీ బీహార్ ను వదిలి జూబ్లిహిల్స్ లో తిష్టవేసి ముస్లిం ఓట్ల కోసం ప్రచారం చేస్తున్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయం మానుకోవాలి. డీసీపీ చైతన్యపై హత్యాయత్నం చేసిన రౌడీషీటర్ పై కఠినాతి కఠినంగా చర్యలు తీసుకోవాలి. యూపీ ప్రభుత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలి. అక్కడ రౌడీషీటర్లకు బెయిల్ వచ్చినా బయటకు రాకుండా జైల్లోనే ఉండే పరిస్థితి. అట్లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప రౌడీషీటర్లను కంట్రోల్ చేయాలి. దురదృష్టం ఏమిటంటే.... రాష్ట్ర ముఖ్యమంత్రే నక్సలిజం నా ఫిలాసఫీ అంటారు. ఒవైసీ మంచోడని అంటారు. అక్బరుద్దీన్ ఒవైసీ కొడంగల్ లో పోటీ చేస్తే గెలిపిస్తానని అంటారు. హైదరాబాద్ నడిబొడ్డున డీసీపీపై హత్యాయత్నం జరిగినా పట్టించుకోరు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎంఐఎం వద్ద మోకరిల్లుతున్నరు. ఇది సరికాదు. శాంతిభద్రతలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చర్చ, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామంలో ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు దళారులపై ఆధారపడకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు, ఏపీవో, సీసీ, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ, ఫిర్యాదుల పై వెంటనే స్పందిస్తూ చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు.



**చర్చ :- తేది:27-10-2025**
సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన దాదాపు 55 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిది లో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల,నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు.

## నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిరంతరం గమనించాలి
- పోషణ మాసం ముగింపు వేడుకల్లో కేంద్ర హెూం శాఖ
- సహాయ మంత్రి బండి సంజయ్
కరీంనగర్ జిల్లా
- అధికారుల పనితీరు బాగుందని ప్రశంసలు










**చర్చ :- కరీంనగర్**
నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని.ప్రజలకు పోషకాహారం ప్రాధాన్యతపై మరింత అవగాహన కల్పించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.. అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కళాభారతి లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు వేడుకలు నిర్వహించగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉండి పిల్లలు పోషకాహార లోపం బారిన పడకుండా చూసుకోవాలన్నారు. ఇందుకు తగ్గట్లు మనం తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలన్నారు. బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే చిన్నారులు శారీరకంగా మానసికంగా దృఢంగా మారుతారని పేర్కొన్నారు.ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే కేంద్రం 21 వేల కోట్లు చిన్నారుల సంక్షేమానికి కేటాయించినట్లు వివరించారు. జిల్లాలో 52,000 మంది లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు.చిన్నారుల సంక్షేమం, విద్య, వైద్యానికి జిల్లా కలెక్టర్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ప్రశంసించారు. నివేదికల ప్రకారం సంబంధిత శాఖ అధికారుల పనితీరుతో రాష్ట్రంలోనే మన జిల్లా ముందువరుసలో ఉందన్నారు. అవగాహన లేకనే అనారోగ్య సమస్యలు వస్తాయని.. ప్రతి ఒక్కరూ పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ రోజు ఏదో ఒక టాబ్లెట్ వేసుకుంటున్నారని, ఇది తగ్గాలని ఆకాంక్షించారు.అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధులు అందిస్తానని ప్రకటించారు. పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలి యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలవుతున్నారనిమన పిల్లలు ఏం చేస్తున్నారు.. ఎవరిని కలుస్తున్నారు.. ఏం తింటున్నారు ఇలా వారి ప్రవర్తన పై నిరంతరం గమనించాలని కేంద్రమంత్రి తల్లిదండ్రులకు సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్తుభారత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. డ్రగ్స్ గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. 20వేల మందికి సైకిళ్ళు ఇచ్చాం.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ బడుల్లో పదో తరగతి చదివే బాల బాలికలకు సైకిళ్ళు అందించినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే సర్కారు ఆసుపత్రుల్లో ఎక్స్ రే మిషన్లు, తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆయుష్మాన్ భారత్ కార్డు కింద ఐదు లక్షల రూపాయల వరకు వైద్యం పొందవచ్చున్నారు. అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను కేంద్ర మంత్రి ప్రశంసించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం జబ్బుల దారిన పడకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలో వివరించడమన్నారు.ప్రస్తుత సమాజంలో చిన్నారులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని.. జిల్లాలో వారి సంఖ్య తగ్గించాలని సిబ్బందికి సూచించారు. ఐదేళ్ల వరకు 90 శాతం మెదడు ఎదుగుతుందని.. ఈలోగా చిన్నారులు పోషకాహార లోపం బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత పేరెంట్స్ దేనని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తప్పనిసరిగా సమీపంలోని అంగన్వాడి కేంద్రానికి వెళ్లి పోషకాహారం గురించి తెలుసుకోవాలని సూచించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూన్యూట్రిషన్ ఫుడ్, హెల్త్ పై అవగాహన కల్పించేందుకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం మాత్రమే తీసుకోవాలన్నారు. మన ప్లేట్లు లో ప్రోటీన్లు, విటమిన్లు ఫైబర్ తో కూడిన ఆహారం ఉండేలా చూసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని.. ఇంట్లో అందరూ కలిసి తినాలన్నారు.అనారోగ్యానికి గురైతే ప్రభుత్వాసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. లిజిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ పోషణ మాసోత్సవంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా చేపట్టిన రంగోలి పోటీలు, పోస్టర్ మేకింగ్ వాల్ పెయింటింగ్, కాన్షియస్ క్లబ్ ద్వారా సహాయక సంఘాల సభ్యులతో కలిసి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆవరణలో ఏర్పాటుచేసిన పోషకాహారం స్టాళ్లను కేంద్ర మంత్రి పరిశీలించారు. అనంతరం అన్నప్రాసన, సీమంతం కార్యక్రమాలు నిర్వహి ంచారు. అనంతరం పోషకాహారం ప్రతిజ్ఞ, నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారుఅనంతరం వంటల పోటీల్లో విజేతలు గా నిలిచిన వారికి, పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిడిపివోలు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనరులను పర్యావరణ అభివృద్ధికి వినియోగించుకోవాలి

- జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్
- వన సంరక్షణ సమితి సభ్యులకు ట్రాక్టర్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి



**చర్చ, సత్తుపల్లి:** వన సంరక్షణ సమితులు అటవీ పరిరక్షణతోపాటు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వనరులను పర్యావరణ అభ్యున్నతికి వినియోగించుకోవాలని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ అన్నారు. మండలంలోని నీలాద్రి అర్బన్ పార్క్ వద్ద చంద్రాయపాలెం వన సమరక్షణ సమితి సభ్యులకు రూ.11 లక్షల విలువైన ట్రాక్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే మట్టా రఘమాయి సమితి సభ్యులు రజిన్ని సురేష్ కుమార్, పండ్ల బాబులకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ సమితి సభ్యుల అభివృద్ధికి ప్రభుత్వం, అటవీ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ప్రతి సభ్యుడు మరింత చెలిమిగా, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్ మాట్లాడుతూ వన సమరక్షణ సమితులు అటవీ సంరక్షణలో చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. వారి కృషితో గ్రామాలు పచ్చగా, సమృద్ధిగా మారాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. వన సమరక్షణ సమితి సభ్యుల భవిష్యత్ అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం అటవీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. ట్రాక్టర్ అందుబాటులోకి రావడం వల్ల సమితి బలోపేతం కావడంతో పాటు, సభ్యుల జీవనోపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ విభాగ అధికారి వడపల్లి మంజుల, అటవీ రేంజ్ అధికారులు పి. స్నేహలత, జి. ఉమా, డీఆర్ఓ ఎం.ఆర్.పి. రావు, ఎఫ్ఎస్‌వోలు నాగరాజు, అరుణ్ కుమార్, కొండారెడ్డి, భాస్కర్, రమేష్, వేణుమాధవ్, అలాగే బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా హక్కులకై కదం తొక్కిన ఐద్వా

- స్త్రీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి








**చర్చ, సత్తుపల్లి:** మహిళా హక్కుల కోసం ఎందరో నాయకులు పోరాటం చేశారని, మహిళా సంఘం పోరాట ఫలితంగా ఎన్నో హక్కులను సాధించుకున్నామని, అయినప్పటికీ మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, ప్రభుత్వాలు మారినా ఈ దాడులను మాత్రం నివారించలేకపోతున్నాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా సత్తుపల్లి డివిజన్ మహాసభ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రజా సంఘాల భవనం నుండి కల్పతరు సెంటర్, కళాభారతి వరకు మహా ర్యాలీ నిర్వహించారు. కొండపల్లి దుర్గాదేవి నగర్‌లో సీనియర్ నాయకురాలు ఎన్.హైమావతి ఐద్వా జెండావిష్కరణ చేయగా, అమరవీరులు మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ, కొండపల్లి దుర్గాదేవిల చిత్రపటాలకు ప్రతినిధులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు పాకాల పాటి ఝాన్సీ, జాజిరి జ్యోతిలు అధ్యక్షత వహించగా, మల్లు లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 33 లక్షల మంది మహిళలకు ఇండ్ల స్థలాలు లేవని, అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని అన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అందరికీ అందుబాటులోనికి తీసుకురావాలని, 33% రిజర్వేషన్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, మహిళల పైన హింసకు కారణమైన మద్యాన్ని నిషేధించాలని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వలన మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కేరళలోని కుటుంబ శ్రీ పథకం కింద ప్రభుత్వమే మైక్రో ఫైనాన్స్ సంస్థల పైన చర్యలు తీసుకుంటుందని, అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా హక్కుల సాధనకై మహిళలందరూ చైతన్యవంతంగా, ఐక్యంగా పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పద్మ, జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతావి అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి మహిళాభివృద్ధిని అణిచివేసి తిరోగ మనం వైపు తీసుకెళ్తుందని ఆరోపించారు. అనంతరం 21 మందితో నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు జొన్నలగడ్డ సునీత, శిలం కరుణ, గుడిమెట్ల రజిత, తన్నీరు కృష్ణవేణి, చెరుకు రత్నకుమారి, మిట్టపల్లి నాగమణి, రాణి, రుద్రమదేవి తదితరులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు - కరీంనగర్ త్రీ టౌన్ పోలీసుస్టేషన్ నందు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం - సీపీ గౌష్ ఆలం



**చర్చ :- కరీంనగర్**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం నాడు కరీంనగర్ త్రీ టౌన్ పోలీసుస్టేషన్ నందు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో మరియు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.

## కరీంనగర్‌లో సీసీఎస్ పోలీసుస్టేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్







**చర్చ :- కరీంనగర్.** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ గారు ఈ రోజు (27-10-2025) సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుస్టేషన్ కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఇంతకుముందు కరీంనగర్ టూ టౌన్ పోలీసుస్టేషన్ భవనం పైన పనిచేసిన సీసీఎస్ పోలీసుస్టేషన్‌ను, కరీంనగర్ రూరల్ ఏసీపీ కార్యాలయ కాంపౌండ్‌లో నిర్మించిన నూతన భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ గారు పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా సీసీఎస్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సీసీఎస్ పోలీసుస్టేషన్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, ముఖ్యంగా నేరస్థులను పట్టుకోవడంలో వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నూతన భవనంలోకి సీసీఎస్ కార్యాలయం సేవలను సీపీ గారు అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్ లతో పాటు సీసీఎస్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాపారులకు అండగా ఉంటాము ఆదరించండి

**మా ప్యానల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి.**
**మంత్రుల ఆశీర్వాదంతో మీ ముందుకు వచ్చాము**
**అర్బన్ బ్యాంకుకు మహర్దశ తీసుకొస్తాం**
**బ్యాంకు నిర్వహణలో వర్తకులు వ్యాపారుల పాత్ర కీలకం**
**ఎక్కడికి వెళ్ళినా అర్బన్ బ్యాంక్ ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు**
**ఖాతాదారులకు సంపూర్ణ భద్రత మాది పూచీ**
**నీతిమంతమైన సేవలందిస్తాం..**
**డిపాజిట్ దారుల నమ్మకాన్ని నిలబెడతాం**
**ఖాతాదారులకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్** అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి వెలిచాల టవర్ సర్కిల్, ప్రకాశం గంజు శాస్త్రి రోడ్ లో విస్తృతంగా ప్రచారంఅర్బన్ బ్యాంకు నిర్వహణలో వ్యాపారుల పాత్ర కీలకమనీ, నీతిమంతమైన సేవలందించేందుకు తమ ప్యానెల్ కు వ్యాపార వాణిజ్య ప్రతినిధులు మద్దతుగా నిలిచి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వ్యాపారస్తుల సహకారం ఎంతో అవసరమని తమ ప్యానెల్ ను దీవించాలని కోరారు. వ్యాపారులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని మీ ముందుకు వచ్చామని తెలిపారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని ప్రముఖ వాణిజ్య వ్యాపార ప్రాంతాలైన టవర్ సర్కిల్ ప్రకాశం గంజి శాస్త్రి రోడ్ లో వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. వర్తకులు..వ్యాపారస్తులు.. వివిధ రంగాల్లో నిష్ణాత్ములైన ప్రముఖులను రాజేందర్ రావు కలిసి అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో తమ ప్యానెల్ కు మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకోసం తమ ప్యానల్ ను గెలిపించాలో వారికి పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ తమ ప్యానెల్ లో అన్ని వర్గాలకు పెద్దపీట వేశామని సామాజిక న్యాయం పాటించామని తెలిపారు. తమ ప్యానల్ అభ్యర్థులు నీతిగా నిజాయితీగా అంకితభావం మంచి ఆలోచన వ్యక్తిత్వంతో పాటు సామాజిక సేవ చేయడంలోనూ ముందున్నారని పేర్కొన్నారు. అలాంటి వారిని అర్బన్ బ్యాంకు పాలకవర్గంలో ఉంచాల్సిన బాధ్యత వ్యాపారస్తులు, అర్బన్ బ్యాంక్ ఓటర్లకు ఉందని రాజేందర్రావు తెలిపారు. అర్బన్ బ్యాంకును బ్యాంకు గానే అభివృద్ధి చేస్తామని రాజకీయ ప్రమేయం లేకుండా అభివృద్ధి బాట పట్టిస్తామని పేర్కొన్నారు. గతంలో పలు ఆరోపణలు వచ్చినట్లుగా కాకుండా చిన్న అవినీతి మరక అంటకుండా సేవలందించేందుకు తాను బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చారు. వ్యాపారులు వర్తకులు వాణిజ్య ప్రతినిధులు అర్బన్ బ్యాంక్ ఓటర్లు తమ అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు. గతంలో పనిచేసిన వారే మళ్లీ వచ్చి ఓట్లు అడుగుతున్నారనీ, మరోసారి మోసపోవద్దని సూచించారు. వెళ్లినా ప్రతిచోట తమ ప్యానెల్ కు అర్బన్ బ్యాంకు ఓటర్లు.. వాకర్సు.. పెద్దలు అండగా నిలుస్తామని ముందుకు వస్తున్నారని ఇది తమకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఎక్కడికి వెళ్లినా అర్బన్ బ్యాంక్ ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారని తమ ప్యానెల్ అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ పాలసీలతో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించవచ్చు

**- ప్రతి ఒక్కరికి లైఫ్ ఇన్సూరెన్స్ ఉండాలన్నదే టాటా ఏఐఏ లక్ష్యం**
**- టాటా ఏఐఏ బ్రాంచి మేనేజర్ సతీష్ జక్కుల, పార్ట్నర్ రాంగోపి**







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**కుటుంబ పెద్దను కోల్పోతే.. ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని, అయితే టర్మ్ ఇన్సూరెన్స్‌లు తీసుకోవడం వల్ల వ్యక్తి మరణించినా అతని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించవచ్చునని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచి మేనేజర్ సతీష్ జక్కుల, టాటా ఏఐఏ పార్ట్నర్ పొతురెడ్డిపల్లి రాంగోపి అన్నారు. టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ బిజినెస్ అసోసియేట్ పోరండ్ల కమలారాణి ఆధ్వర్యంలో సోమవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని ఎ.వి. ఫంక్షన్ హాల్‌లో బిజినెస్ ఆపర్చునిటీ ప్రెజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన సతీష్, రమాగోపిలు మాట్లాడుతూ సమాజంలో ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని అన్నారు. ఒక వ్యక్తి తనయొక్క జీవిత విలువను తెలుసుకున్నప్పుడు ఖచ్చితంగా పాలసీ తీసుకుంటాడన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో అగ్రగామి కంపెనీల్లో ఒకటిగా ఉన్న టాటా లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ తీసుకుంటే వారి కుటుంబానికి రక్షణ కల్పించినవారవుతారన్నారు. ఇటీవల టాటా లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీలు తీసుకుని వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలకు రూ.కోటి చొప్పున క్లెయిమ్ చెల్లించినట్లు గుర్తుచేశారు. వస్తులకు ఇన్సూరెన్స్ చేయించిన విధంగానే మనిషికి కూడా ఇన్సూరెన్స్ ఎంతో అవసరమన్నారు. అంతేకాక ఇన్సూరెన్స్ రంగంలో చేరి బిజినెస్ చేయడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావచ్చునని చెప్పారు. ఎంతోమంది తాము చేస్తున్న ఉద్యోగాలను విడిచిమరీ ఇన్సూరెన్స్ ఏజెంట్లుగా కొనసాగుతున్నారన్నారు. భవిష్యత్తులో ఇన్సూరెన్స్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కొత్తగా ఏజెంట్లుగా, లీడర్లుగా చేరాలనుకునేవారికి తమ యొక్క సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ రాహుల్, లీడర్లు గాయత్రి, చందు, అడ్వైజర్లు సామ్రాజ్యం, జ్యోత్స, డేవిడ్ రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

**-మొక్కలు అందించిన నైనిక రజువా**

టాటా ఏఐఏ బిజినెస్ ఆపర్చ్యునిటీ ప్రెజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న బ్రాంచి మేనేజర్ సతీష్, పార్ట్నర్ రాంగోపిలతోపాటు పాల్గొన్న లీడర్లు, అడ్వైజర్లు తదితరులందరికీ కొత్తగూడెంకు చెందిన ప్రకృతి హరితదీక్షకురాలు నైనిక రజువా వివిధరకాల మొక్కలు అందించింది. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి ప్రకృతిని కాపాడాలని, తద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించగలుగుతామని నైనిక రజువా తెలిపింది. ప్లాస్టిక్‌ను వాడకూడదని, ప్లాస్టిక్ బాటిళ్ల స్థానంలో బాటిళ్లు, ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గన్నీ బ్యాగ్స్ లేదా గుడ్డ సంచలను వాడాలని సూచించింది. చిన్నతనం నుంచే ప్రకృతి పట్ల నైనిక చూపిస్తున్న శ్రద్ధను అక్కడి వారందరూ ప్రశంసించారు.

## విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతాం

**- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు విజయ్**




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, విద్యార్థుల హక్కులకై ప్రగతిశీల విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నిరంతరం పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు విజయ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పీడీఎస్‌యూ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి, తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపనకై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరుపుకోబోతున్నదని తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రిని కేటాయించే పరిస్థితి కనబడటం లేదని, రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ 4 సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. గురుకులాలలో విష ఆహారం విద్యార్థులు మరణాలపాలవు తున్నారని, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. సమస్య ఉత్పన్నమైయినప్పుడు మాత్రమే అధికారులు విద్యాలయాలను పర్యవేక్షించడం తప్ప పరిష్కరించిన పాపాన ఏ అధికారి, పాలకులు గాని లేరన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని హామీకే పరిమితం చేసిందని, విద్యారంగా అభివృద్ధిలో గిరిజన ప్రాంతం అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంపదను తరలించుకోవడమే తప్ప ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే ఆలోచనలోనే పాలకులు లేరన్నారు. రాష్ట్ర నాలుగవ మహాసభ జిల్లా విద్యార్థులు అదేవిధంగా మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, సంతోష్, లక్ష్మి, వెన్నెల,ఈ ప్రవళిక, అరుణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- జిఎంకు%హా%గుర్తింపు సంఘం ఎఐటియుసి వినతి**



**చర్చ, సింగరేణి:**కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి వి.మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో జిఎంకు సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వి.మల్లికార్జునరావు మాట్లాడుతూ కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ నెల జరిగిన సర్ఫేస్ ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్స్ కౌన్సిలింగ్‌లో అవకతవకలు జరిగాయని, జూనియర్ టెక్నీషియన్స్‌ను సత్తుపల్లికి పంపి అక్కడ విధులు నిర్వహిస్తున్న సీనియర్ టెక్నీషియన్స్‌ను ఏరియాలోని డిపార్ట్‌మెంట్స్‌లో సర్దుబాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. కౌన్సిలింగ్‌ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీ ప్రకారం బదిలిచేసి సీనియర్ కార్మికులకు న్యాయం చెయ్యాలని కోరారు. అదేవిధంగా వికె కోల్‌మైన్‌లో పంప్ఆపరేటర్ ఖాళీలను భర్తీ చేయాలని, పంప్ ఆపరేటర్ యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు అర్హతను బట్టి ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బేరర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శులు హుమాయూన్, ఏంఆర్‌కే ప్రసాద్, సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, బండి వెంకటరమణ, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెల నగర్‌లో నీటి, కరెంటు, రోడ్డు సౌకర్యాలు కల్పించాలి - జలాల్ డిమాండ్





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**పాత కొత్తగూడెం ప్రాంతంలోని 75 గజాల ప్రభుత్వ స్థల లబ్ధిదారుల వెన్నెల నగర్ కాలనీలో ప్రాథమిక సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం జరుగుతోందని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆయన నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన గత ప్రభుత్వం ఇచ్చిన 75 గజాల స్థలాల్లో ఇళ్లు కట్టుకునే అవకాశమే లేకుండా నీటి, విద్యుత్, రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యల పరిష్కారంలో అధికారుల కాలయాపన సరైంది కాదు" అని మండిపడ్డారు.జలాల్ తెలిపారు "ఇందిరమ్మ ఇండ్లు 45 రోజుల్లో ముగ్గు వేయకపోతే రద్దు అవుతాయి అని అధికారుల హడావుడి సరికాదు. ప్రాథమిక సౌకర్యాలు లేకపోతే ప్రజలు ఇళ్లు ఎలా కడతారు అనే విషయంపై ఎవరూ ఆలోచించడం లేదు" అన్నారు.అనేక స్థలాల్లో నిరుపయోగ విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వాటిని తొలగించమని పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "సమస్యలు పరిష్కరించే దాకా మేము ముగ్గులు వేసుకునే పరిస్థితి లేదు" అని జలాల్ స్పష్టం చేశారు.తరువాత సమస్యల వివరాలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ సుజాతకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ వెన్నెల నగర్‌లోని సమస్యలను జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లక్కు కిక్కు

**- ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా**
**- పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు: కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**భద్రాద్రి కొత్తగూడెం



జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని చెప్పారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతోపాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్, సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# మొంథా తుపాన్ విశాఖ మేయర్ ఎమర్జెన్సీ మీటింగ్



**విశాఖపట్నం, అక్టోబర్ 27:** మొంథా తుపాన్ నేపథ్యంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు (సోమవారం) అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. మొంథా తుపాన్ నేపపథ్యంలో పూర్తిగా అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం ఎప్పటికప్పుడు సమీక్షలు, క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని అంచనా వేస్తున్నామన్నారు. ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాలు, నైట్ షెల్టర్స్‌ను స్వయంగా వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు. ఎటువంటి పరిస్థితి ఏర్పడినా ఎదుర్కొనేందుకు జీవీఎంసీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.తుపాన్ తీవ్రత తగ్గే వరకు 24%ఇ%7 అధికారులు, కార్మికులు అందుబాటులలో ఉంటారని వెల్లడించారు. రాత్రి సమయంలో పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించామన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని చెప్పుకొచ్చారు. విద్యుత్, తాగునీరు, మౌలిక సదుపాయాలకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మరోవైపు మొంథా తుపాన్ ప్రభావంతో కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. తుపాన్ దగ్గరకు వచ్చేకొద్దీ మరింత ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ. వేగంతో మొంథా తుపాన్ కదిలిందని.. ప్రస్తుతానికి చెన్నైకి 480 కి.మీ., కాకినాడకు 530 కి.మీ., విశాఖపట్నానికి 560 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ రేపు (మంగళవారం) ఉదయానికి తీవ్ర తుపాన్‌గా మారే అవకాశం ఉందని తెలిపారురాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ చెప్పారు. తీరం వెంబడి గంటకు 90–110 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని.. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

- రాష్ట్ర%ష్ట్ర% పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి
- రాబోయే 2 రోజుల పాటు తుపాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం
- 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి








**చర్చ :- కరీంనగరం**

పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావుతుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజోన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజోన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పత్తి, వరి పండించిన రైతులు తమ పంట ఉత్పత్తులను ఆరబెట్టుకోవాలని మంత్రి సూచించారు. 12% కంటే ఎక్కువ తేమ ఉంటే సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు చేయరని అన్నారు. మన రైతులకు నష్టం కల్గవద్దని వీలైనంతవరకు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. లిసీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ధాన్యం, పత్తి, మొక్కజోన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరుగనుందని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు ఏపి లో వస్తున్న తుపాన్ ప్రభావం మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలపై అధికంగా పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టం కాకుండా జాగ్రత్తపడాలని సీఎస్ సూచించారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా ప్రస్తుతం పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల అప్ డేట్ మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి షెడ్యూల్ ప్రకారం పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో కౌలు రైతుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారుల లాగిన్ లో అవకాశం కల్పించామని అన్నారు. పతి పంట పండించిన కౌలు రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలని సిఎస్ తెలిపారు.

# ఏపీకి భారీ వర్ష సూచన ఫ్లాష్ ఫ్లడ్స్‌కు ఛాన్స్



**విశాఖపట్నం, అక్టోబర్ 27:** నైరుతి– ఆగ్నేయ బంగాళాఖాతాలను ఆనుకుని మొంథా తుపాన్ () వేగంగా కదులుతోంది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఏపీలో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఆరు రాయలసీమ జిల్లాల్లో, మూడు కోస్తా జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొంది. అలాగే ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, కర్నూల్, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉన్నట్లు వెల్లడించింది. బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని స్పష్టం చేసింది. అన్ని పోర్టుల్లో ఒకటో నెంబర్ హెచ్చరిక కొనసాగుతోందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే ఏపీలోని పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లను ప్రకటించింది వాతావరణ శాఖ.

# కర్నూలు బస్సు దుర్ఘటనపై వైసీపీ దుష్ప్రచారం



**అమరావతి, అక్టోబరు27 :** శవ రాజకీయాలు చేయడమే వైసీపీ లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు బస్సు దుర్ఘటనపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ ఘటనలో వైసీపీ, బ్లూ మీడియా అనేక తప్పుడు కథనాలు సృష్టిస్తోందని ఫైర్ అయ్యారు. ఏపీలో అర్ధరాత్రి బెల్టు షాపులు నడుస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కర్నూలు ప్రమాదంపై ఏపీ ప్రభుత్వం వెంటనే స్పందించిందని గుర్తుచేశారు. (సోమవారం) అమరావతి వేదికగా మీడియాతో మాట్లాడారు ఆలపాటి రాజేంద్రప్రసాద్.ఈ ఘటన జరిగిన సమయంలో దుబాయ్‌లో సీఎం చంద్రబాబు ఉన్నారని.. అక్కడి నుంచి వెంటనే స్పందించారని తెలిపారు. మంత్రులకు ఘటన స్థలానికి వెళ్లి... సహాయక చర్యలు వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారని పేర్కొన్నారు. చనిపోయిన బైకర్ మద్యన్ని బెల్ట్ షాపులో కొనుగోలు చేయలేదని, ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్స్‌డ్ దుకాణం నుంచే కొనుగోలు చేసినట్లు సీసీటీవీ ఫుటేజీలో క్లారిటీగా ఉందని నొక్కిచెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో మద్యం షాపులు నడుస్తున్నాయని ఉద్ఘాటించారు. కర్నూలు ఘటనకు కారణమైన ట్రావెల్స్ బస్సుకు పర్మిట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ సరైనా పత్రాలు లేవనే విధంగా తప్పుడు కథనాలని బ్లూ మీడియా ప్రసారం చేసిందని దుయ్యబట్టారు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్.సిద్ధాంతపరంగా రాజకీయ పోరాటాలు చేయెచ్చు కానీ ఇలాంటి విషయంలో రాజకీయాలు చేస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలాంటి సమయంలో కర్నూలు బస్సు ఘటన రాజకీయాలకు అవసరమా..? అని నిలదీశారు. వైసీపీ హయాంలో కల్తీ మద్యంతో చాలామంది చనిపోయారని ఆరోపించారు. మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు జైలుకెళ్లారని విమర్శించారు. జగన్ అండ్ కో చేసిన కుంభకోణాలు, కల్తీ మద్యం అంశాలని పక్కదోవ పట్టించడానికి కర్నూలు బస్సు ప్రమాద ఘటనని ఆ పార్టీ నేతలు ఎంచుకున్నారని ఎద్దేవా చేశారు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్.పోలవరం కాపర్ డ్యామ్, అమరావతిపై కూడా ఇలానే అసత్య ప్రచారం చేశారని ఫైర్అయ్యారు. అలాగే, ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం డీఏ ఇవ్వలేదని తప్పుడు ప్రసారం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ ధనం ఎలా దోచుకోవాలో వైసీపీ నేతలకే తెలిసిన విద్య అని

# రంగంలోకి ఆమ్రపాలి అధికారుల పరుగులే పరుగులు



**కృష్ణా జిల్లా, అక్టోబర్ 27:** మొంథా తుపాన్‌ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నారు. తుపాన్ నేపథ్యంలో అప్రమత్తమైన మంత్రులు, అధికారులు.. ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇక మొంథా తుపాన్ నేపథ్యంలో కృష్ణా జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి.. వెంటనే రంగంలోకి దిగారు. ఆమ్రపాలి రాకతో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. జిల్లాకు వచ్చిన మరుక్షణమే ఫీల్డ్ విజిట్‌తో అధికారులను పరుగులు పెట్టించారు ఆమ్రపాలి.మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఆమ్రపాలికి జాయింట్ కలెక్టర్ నవీన్ వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని ఈ సందర్భ ంగా అధికారులకు ఆర్డర్స్ పాస్ చేశారు.ఇక మంగినపూడి బీచ్ లోకి ఎవ్వరినీ వెళ్లనీయవద్దని స్పెషల్ ఆఫీసర్ ఆదేశించారు. (సోమవారం) మధ్యాహ్నం మచిలీపట్నం మంగినపూడి బీచ్‌ను ఆమ్రపాలి సందర్శించారు. బీచ్ వద్ద నెలకొన్న తాజా పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సముద్రంలో అలల ఉధృతి అధికంగా ఉండటంతో బీచ్‌లోకి ఎవ్వరినీ అనుమతించవద్దని స్పష్టం చేశారు. పోలీస్, మెరైన్ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ప్రత్యేక అధికారి ఆమ్రపాలి ఆదేశించారు.కాగా.. మొంథా తుపాన్ ప్రభావిత జిల్లాలకు ప్రభుత్వం.. ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. వర్షాలు తగ్గే వరకు రిలీఫ్ రిహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్స్‌ను సర్కార్ ఆదేశించింది.

# బస్సు దగ్ధం ఘటన డెడ్‌బాడీస్ అప్పగింత పూర్తి




**కర్నూలు, అక్టోబర్ 27:** కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో నేటితో మృతదేహాల అప్పగింత పూర్తి అయ్యింది. (సోమవారం) ఉదయం తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ (29) మృతదేహా న్ని కుటుంబసభ్యులకు అప్పగించారు అధికారులు. కర్నూలు ఎమ్మార్వో ఆంజనేయులు, పోలీసుల సమక్షంలో కర్నూలు స్మశాన వాటికలో ప్రశాంత్ మృతదేహానికి కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా.. ఈనెల 24న జిల్లాలో జరిగిన బస్సు దగ్ధం ఘటనలో 19 మంది సజీవ దహనం అయిన విషయం తెలిసిందే. మృతదేహాలను డీఎన్ఏ నివేదిక ఆధారంగా కుటుంబసభ్యులకు అధికారులు అప్పగించారు.నిన్నటి వరకు 18 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు. శుక్రవారం (ఈనెల 24న) ప్రమాదం జరుగగా అదే రోజు అర్ధరాత్రి రెండు గంటల వరకు డాక్టర్లు 16 బృందాలుగా ఏర్పడి డెడ్‌బాడీస్‌కు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. బంధువుల డీఏఎన్ తీసుకుని అదే రోజు పరీక్ష నిమిత్తం మంగళగిరి ల్యాబ్‌కు పంపించారు. ఆదివారం ఉదయం డీఎన్ఏ రిపోర్టులు రావడంతో మృతదేహాలను బంధువులకు అప్పగించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. డీఎన్ఏ రిపోర్టుల మ్యాచింగ్ ప్రకారం మృతదేహాలను వారివారి కుటుంబసభ్యులకు హ్యాండోవర్ చేశారు.మృతదేహాలతో పాటు డీఏన్ఏ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్టులను కూడా ఇచ్చారు. నిన్ననే 18 మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించేశారు. ఇక బీహార్‌కు చెందిన మృతుడి అంత్యక్రియలను కుటుంబసభ్యుల అభ్యర్థనతో కర్నూలులోనే పూర్తి చేశారు. అలాగే ఈరోజు 19వ మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. దీంతో తమిళనాడుకు చెందిన ప్రశాంత అంత్యక్రియలు కూడా కుటుంబసభ్యుల వినతితో కర్నూలులోనే పూర్తి అయ్యాయి.

# బస్సు ప్రమాద మృతదేహాల గుర్తింపు



**అలంపూర్, అక్టోబర్ 26 :** కర్నూలు జిల్లా చిన్న టేకూరు శివారు 44వ జాతీ య రహదారిపై శుక్రవారం జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది అగ్నికి ఆహుతై న విషయం విదితమే. గుర్తుపట్టలేని స్థితి లో ఉన్న మృతదేహాల మాంసపు ముద్దలను.. వారి కుటుంబ సభ్యుల రక్త నమూనాలను సేకరించి డీఎన్ఏ పరీక్షల అనంతరం ఆదివారం వారివారి కుటుం బ సభ్యులకు అప్పగించారు. ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ అందజేసి, మృతదేహాలను అంబులెన్స్‌లో వారివారి ప్రాంతాలకు తరలించారు. మృతుల్లో తెలంగాణకు చెందిన వారు ఆరుగురు ఉన్నారు.కర్నూలు జిల్లా, లెందకొండ,పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న టేకూరు వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి శివశంకర్ మద్యం మత్తులో ఉండి బైక్ నడుపుతూ ప్రమాదానికి గురై మృతి చెందినట్టు ఎస్పీ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆర్ఎఫ్ఎస్ఎల్ నివేదిక ప్రకారం మృతుడి విస్సెరా నమూనాలో మద్యం ఆనవాళ్లు ఉన్నట్లు తేలిందనని తెలిపారు.

# మంగళవారం ఆ జిల్లాలోని విద్యాసంస్థలు అన్నింటికి సెలవు



**అమరావతి, అక్టోబరు27 :** మొంథా తుపాను ఆంధ్రప్రదేశ్‌వైపు దూసుకువస్తుంది. అక్టోబర్ 28వ తేదీ అర్ధరాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం వరకూ కాకినాడ జిల్లాలో అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. కడప, అన్నమయ్య, ఏలూరు, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ, పల్నాడు జిల్లాల్లో మంగళవారం అన్ని విద్యాసంస్థలకు సెలవు ఇచ్చారు. తుపాను తీవ్రత, పరిస్థితిని అనుసరించి సెలవులలో మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉంది.అక్టోబర్ 28 మంగళవారం పల్నాడు జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, అంగన్‌వాడీ పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 28వ తేదీ సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు వెల్లడించారు. ఇక మంగళవారం రోజున శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పు గోదావరి, కాకినాడ, జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, జిల్లా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోనూ అతి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని అంచనా వేసింది.తుఫాన్ హెచ్చరికలతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. తుఫాను ప్రభావిత జిల్లాలకు శాటిలైట్ ఫోన్లు అందించడంతో పాటు %ఖీ% బృందాలను సిద్ధం చేసింది. సహాయక చర్యల కోసం ఇరిగేషన్, సివిల్ సప్లైస్, మెడికల్, విద్యుత్ శాఖల సిబ్బందిని సిద్ధం చేసింది.

# రెండో దశలో 9 రాష్ట్రాలు, 3 యూటీల్లో ఎస్ఐఆర్ ఈసీ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ చేపడుతోంది.ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది.షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ ప్రక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవుతుంది.తొమ్మిది రాష్ట్రాలతో పాటు యూటీలురెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.




# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తి గా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక ప్రక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూ ర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ కాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు.జస్టిస్ సూర్యకాంత్ ఎవరు?హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావ రణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబు దారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరా లను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చా రు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్‌ఓపీ స్కీమ్ ను ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.



# డిజిటల్ అరెస్ట్ మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన

**ఢిల్లీ, అక్టోబర్ 27:** దేశవ్యాప్తంగా పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మోసాల్లో డిజిటల్ కేటుగాళ్లు.. తమను తాము పోలీసు, అధికారులుగా ప్రదర్శించుకుని, తప్పుడు కోర్టు ఆదేశాలు చూపించి అమాయకుల నుంచి డబ్బు దోచేస్తున్నారు. ఈ సైబర్ క్రైమ్‌లు 'సిస్టమ్‌లో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి' అని సుప్రీంకోర్టు హెచ్చరించింది. సుమోటోగా కేసును విచారణకు తీసుకున్న జస్టిస్ సూర్య కాంత్, జయమల్య బాగ్చీలతో కూడిన బెంచ్, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.ఈ మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ల వివరాలు, దర్యాప్తు పురోగతి, ఫిర్యాదుల సంఖ్య వంటి సమాచారాన్ని అందించాలని కోర్టు రాష్ట్రాల్నీ, యూటీలను ఆదేశించింది. నవంబర్ 3న మరోసారి విచారణ జరుపుతామని చెప్పింది. ఈ అంశం మీద దర్యాప్తు చేపట్టాలా, లేదా? అనే అంశంపై కోర్టు నిర్ణయాన్ని వెలువరించనుంది. ఈ క్రైమ్‌లు పాన్-ఇండియా స్థాయిలో, అంతర్జాతీయ లింకులతో (మయన్మార్, థాయ్‌లాండ్ నుంచి) జరుగుతున్నాయని గుర్తించి, అన్ని కేసులను అప్పగించే అవకాశం ఉందని సూచించింది.కు ఈ కేసులను డీల్ చేయడానికి అదనపు వనరులు, సైబర్ ఎక్స్‌పర్టులు అవసరమా? అని కూడా కోర్టు ప్రశ్నించింది. ప్రతినిధి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కొన్ని కేసులపై ఇప్పటికే దర్యాప్తు జరుగుతోందని కోర్టుకు తెలిపారు. ఈ మోసాలు ప్రత్యేకించి సీనియర్ సిటిజన్స్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఉదాహరణకు హర్యానా అంబాలాలో ఒక వృద్ధ దంపతుల నుంచి రూ.1.05 కోట్లు మోసం చేసిన కేసు (సెప్టెంబర్ 2025) ఆధారంగా కోర్టు స్పందించింది.



# ముస్తఫాబాద్ ఇకపై కబీర్‌ధామ్ యోగి ప్రకటన

**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో మరో గ్రామం పేరు మారనుంది. లఖింపూర్ ఖేరి జిల్లాలోని ముస్తఫాబాద్ గ్రామం పేరును 'కబీర్ ధామ్'గా మార్చనున్నట్టు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ మేరకు తమ ప్రభుత్వం ఒక అధికారిక ప్రతిపాదనను కోరుతుందని, అవసరమైన పరిపాలనా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అప్పటి పాలకులు మార్చిన పేర్లను తిరిగి పునరుద్ధరించడం గతంలోనూ తమ ప్రభుత్వం చేసిందని తెలిపారు.స్మృతి మహోత్సవ్ మేళా 2025లో యోగి అదిత్యానాథ్ సోమవారంనాడు మాట్లాడుతూ, గతంలో పాలకులు ప్రభుత్వ ధనంతో శానవాటికలకు సరిహద్దు గోడలను నిర్మించే వారని, ఇప్పుడు ప్రభుత్వ ధనాన్ని మత, సాంస్కృతిక ప్రాధాన్యత ఉన్న స్థలాలను అభివృద్ధి చేసేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. సెక్యులరిజం పేరుతో ఒక ప్రాంతం పేరును మార్చడం హిపోక్రసీ అనీ, సెక్యులరిజం సాకుతో వారసత్వాన్ని తుడిచివేసే శకం ముగిసిందని అన్నారు.అక్కడ ఒక్క ముస్లిం కూడా లేరుఇటీవల తాను వచ్చినప్పుడు ఇక్కడి గ్రామం పేరు ముస్తఫాబాద్ అని చెప్పారని, ఎంతమంది ముస్లింలు నివసిస్తున్నారని తాను అడిగినప్పుడు ఒక్కరు కూడా లేరని తనకు చెప్పారని యోగి వివరిం చారు. ఇది తనకెంతో ఆశ్చర్యం కలిగించిందన్నారు. ముస్తఫా బాద్ పేరును కబీర్‌ధామ్‌గా మారుస్తామని వారికి చెప్పడం జరిగిందని అన్నారు. సంత్ కబీర్ దాస్‌తో ముస్తఫా బాద్‌కు ఉన్న సాంస్కృతిక సంబంధాన్ని గౌరవిస్తూ పేరు మార్పు జరగనుందని చెప్పారు. గత పాలకులు అయోధ్యను ఫైజాబాద్‌గా, ప్రయాగరాజ్‌ను అలహాబా ద్‌గా మార్చారని, తమ ప్రభుత్వం తిరిగి ఆ ప్రాంతాల పేర్లను పునరుద్ధరి స్తోందని అన్నారు. కాశీ, అయోధ్య, కుషి నగర్, నైమిశారణ్యం, మధుర-బృందావనం, బర్సానా, గోవర్ధనం వంటి పవిత్ర స్థలాల అభివృద్ధికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.



# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణల క్రతువు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలకు కేంద్ర ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టబోతోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఈ సాయంత్రం వెలువడే అవకాశం ఉంది. క్రతువులో భాగంగా వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఈ ప్రక్రియ చేపడుతున్నారు. ఈ సాయంత్రం గం. 4:15 కు జరగనున్న విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన ప్రకటన వెలువడే అవకాశం ఉంది.గత గురువారం ముగిసిన రెండు రోజుల ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశం తర్వాత, భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్ లో జరిగిన ఈ సమావేశంలో ప్రక్రియ కోసం సన్నాహాలను ఖరారు చేయడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల లు సమావేశమయ్యారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు అత్యంత కీలకమైన, కచ్చితమైన, సమగ్రమైన ఓటరు జాబితాలను నిర్ధారించడంపై ఆ సమావేశంలో దృష్టి సారించారు. దీనికి సంబంధించిన ఆవశ్యకతను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నొక్కి చెప్పారు.కాగా, మొదటి దశను 2026 లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌తో సహా దాదాపు 10 రాష్ట్రాలను కవర్ చేస్తుందని భావిస్తున్నారు. ప్రాంతీయ ఎన్నికల సన్నాహాలకోసం ఎన్నికల సంఘం ఇప్పటికే ఆయా రాష్ట్రాల ఒక్కొక్కరిగా మాట్లా డింది. పారదర్శకత, సమన్వయం, సమగ్ర సంసిద్ధత అవసరాన్ని నొక్కి చెబుతూ.క్రతువు కోసం సన్నాహాలు పూర్తి చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ప్రక్రియ సజావుగా అమలు అయ్యేలా చూసేందుకు బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని, బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కూడా పోల్ ప్యానెల్ ఆదేశించింది.




# సీజేఐపై దాడి చేసిన లాయర్‌పై కోర్టు ధిక్కార చర్యలకు సుప్రీం నిరాకరణ



**న్యూఢిల్లీ:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఇటీవల షూ విసిరేందుకు ప్రయత్నించిన లాయర్‌పై కోర్టు ధిక్కార చర్యలు చేపట్టేందుకు అనుమతించేది లేదని సుప్రీంకోర్టు సోమవారం నాడు పేర్కొంది. ఈ విషయంపై సీజేఐ ఎలాంటి కేసు నమోదు చేయలేదని, లాయర్‌పై చర్యలు తీసుకోవడానికి సీజేఐ విముఖత చూపించారని తెలిపింది. లాయర్‌పై కోర్టు ధిక్కారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. కోర్టు ధిక్కార నోటీసు జారీ చేయడం వల్ల సీజేఐపై షూ విసిరిన లాయర్‌కు అనవసర ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుందని, ఈ ఘటన దానంతటదే సద్దుమణుగుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయ పడింది. విష్ణుమూర్తి విగ్రహానికి సంబంధించిన ఒక కేసులో సీజేఐ వ్యాఖ్యలకు నిరసనగా రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ అక్టోబర్ 6న ఆయనపై షూ విసిరేందుకు ప్రయత్నించారు. భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకుని బయటకు పంపారు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ రాకేష్ కిషోర్ నినాదాలు చేశారు. కోర్టులో నినాదాలు చేయడం, షూ విసిరడం కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని, అయితే దీనిపై చట్టం ప్రకారం ముందుకు వెళ్లడం అనేది సంబంధిత న్యాయమూర్తిపై ఆధారపడి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను పరిశీలిస్తామని కూడా తెలిపింది.

# వీధికుక్కల అంశంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు




**ఢిల్లీ:** వీధికుక్కల అంశంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల ఉన్మాదం భారత ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతీసిందని వ్యాఖ్యానించింది. వీధి కుక్కలు మానవులపై చేసే క్రూరత్వం గురించి ఏమంటారు..? అని పిటిషనర్లను ధర్మాసనం ప్రశ్నించింది. కుక్కల దాడులు పెరగడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది. ఇలాంటి సంఘటనలు నిరంతరం జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేసింది. మన దేశాన్ని విదేశీయులు కించపరిచేలా మాట్లాడటానికి కుక్కల బెడద కూడా కారణమని సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది.సుప్రీం నియమాలను అమలుచేసే చర్యలపై అఫిడవిట్లు సమర్పించని.. రాష్ట్రాల సీఎస్‌లకు సుప్రీంకోర్టు సమన్లు జారీ చేస్తున్నట్లు జస్టిస్ విక్రమ్ నాథ్ తెలిపారు. పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలకు సుప్రీంకోర్టు సమన్లు జారీ చేసింది. కేంద్రపాలిత ప్రాంతాలు తమ ఆదేశాల.. అమలు వివరాలను అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఆదేశించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి జస్టిస్ విక్రమ్ నాథ్ వాయిదా వేశారు. అలాగే అఫిడవిట్లను ఎందుకు సమర్పించలేదో వివరణ ఇవ్వాలని సీఎస్‌లను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# యూపీఎస్‌సీ అభ్యర్థి హత్య కేసులో లివిన్ పార్ట్నర్‌తో పాటు మరో ఇద్దరి అరెస్టు



**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని గాంధీ విహార్ ఏరియాలో యూపీఎస్సీ ప్రిపేరవుతున్న 32 ఏళ్ల అభ్యర్థి అనుమానాస్పద రీతిలో మృతిచెందిన విషయం తెలిసిందే. రాంకేశ్ మీనా అనే వ్యక్తి తన ఫ్లాట్‌లో మంటల్లో కాలి ప్రాణాలు విడిచాడు. అయితే ఈ కేసులో ఢిల్లీ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. అతనితో సహజీనవంచేస్తున్న అమ్మాయితో పాటు మర్డర్‌లో భాగమైన మరో ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. ఫోరెన్సిక్ సైన్సులో బీఎస్సీ చదువుతున్న 21 ఏళ్ల అమ్మాయిని, ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్‌ను, అతని స్నేహితుడిని అరెస్టు చేశారు. వీళ్లంతా యూపీలోని మొరాదాబాద్ నివాసితులు.బాధిత వ్యక్తితో యూపీ మహిళ గత కొన్నాళ్ల నుంచి లివిన్ రిలేషన్‌లో ఉన్నది. అయితే మరో ఇద్దరితో కలిసి యూపీఎస్‌సీ ప్రిపేరవుతున్న మీనా అనే వ్యక్తిని హత్య చేయించింది. ఆ హత్యను అగ్నిప్రమాదంగా చిత్రీకరించేలా ప్రయత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. గాంధీ విహార్ బిల్డింగ్‌లోని నాలుగవ అంతస్తులో రాంకేశ్ మీనా నివాసం ఉంటున్నాడు. అక్టోబర్ 6వ తేదీన ప్రమాదం జరిగినట్లు పోలీసులకు సమాచారం వెళ్లింది. ఏసీ బ్లాస్ట్ కావడం వల్ల అగ్ని ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. అయితే మంటల్ని ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో ఓ కాలిన మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు ఆ తర్వాత దర్యాప్తు చేపట్టారు.

# ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. సోమ వారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణేశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. ఇవాళ ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 29 కనిష్ట ఉష్ణోగ్రతలు 17ళీ%జ-19ళీజ%గా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్ఎమ్‌సీ అంచనా వేసింది.ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ-కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్-పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.

చర్చ
తెలుగు దిన పత్రిక
మంగళవారం, అక్టోబర్ 28, 2025



# టీమిండియాకు భారీ షాక్



మహిళల వన్డే వరల్డ్ కప్‌ను పట్టేయాలనే కసితో ఉన్న భారత జట్టుకు భారీ షాక్. ఫామ్‌లో ఉన్న స్టార్ ఓపెనర్ ప్రతీకా రావల్ అనూహ్యంగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ.. బౌండరీ లైన్ వద్ద బంతిని ఆపే క్రమంలో గాయపడిన తనకు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. దాంతో.. కీలకమైన ఆస్ట్రేలియా మ్యాచ్‌కు ఆమె అందుబాటులో ఉంటుందని ఆశించిన హర్మన్‌ప్రీత్ సేనకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టైంది.అసలేం జరిగిందంటే. డీవై పాటిల్ స్టేడియంలో ఆదివారం వర్షం అంతరాయంతో 27 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ కీలక వికెట్లు కోల్పోయింది. అయితే.. శోభన మోస్త్రే (26) కీలక ఇన్నింగ్స్ ఆడింది. రాధా యాదవ్ వేసిన 21వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన శోభన.. చివరి బంతిని మిడాఫ్‌లో బలంగా కొట్టింది. బౌండరీ వెళ్లకుండా బంతిని ఆపబోయిన ప్రతీక.. కొంచెం ముందుకు వెళ్లింది. తిరిగి వెనక్కి వచ్చే క్రమంలో ఆమె షూ స్పైక్స్ గడ్డిలో ఇరుక్కోవడంతో.. కిందపడిపోయింది.ఎడమ కాలిమడిమ మడతపడంతో నొప్పిని భరించలేకపోయింది ప్రతీక. నడవడానికి ఇబ్బంది పడిన ఆమెను సహచరులు డ్రెస్సింగ్ రూమ్‌కు తీసుకెళ్లారు. అయితే.. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగిసినా బ్యాటింగ్‌కు రాలేదు. దాంతో.. స్మృతిమంధానతో కలిసి అమన్‌జోత్ కౌర్ ఇన్నింగ్స్ ఆరంభించింది.మంధానతో పోటీగావర్షం కారణంగా మ్యాచ్ రద్దయినా ప్రతీక ఆరోగ్యం గురించి బీసీసీఐగానీ, కోచ్ మజుందార్‌గానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. దాంతో.. కీలకమైన సెమీస్ పోరులో ఆమె ఆడడంపై సోమవారం స్పష్టత వస్తుందని ఆశించారంతా. కానీ, భారత జట్టుకు, అభిమానులకు షాకిస్తూ..తను టోర్నీ నుంచి వైదొలిగింది. నిరుడు డిసెంబర్‌లో వన్డేల్లో అరంగేట్రం చేసిన ప్రతీక ఓపెనర్‌గా స్థిరపడిపోయింది. చాపకింద నీరులా ఇన్నింగ్స్ నిర్మించే తను.. ఆఖర్లో పవర్‌ఫుల్ షాట్లతో విరుచుకుపడుతూ వరల్డ్ కప్‌లో అదరగొట్టింది. స్మృతి మంధానతో కలిసి పోటీగా ఆడుతూ శుభారంభాలు ఇచ్చిన ప్రతీక.. మెగా టోర్నీలో ఆడిన ఆరు మ్యాచుల్లో ఒక శతకం, హాఫ్ సెంచరీలతో కలిపి 308 రన్స్‌తో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది.లీగ్ దశలో విశాఖపట్టణంలో ఆస్ట్రేలియాపై అర్ధ శతకంతో చెలరేగిన ప్రతీక సెమీస్‌లోనూ చెలరేగిపోవాలని భావించింది. స్మృతి, తను దంచేస్తే టీమిండియాకు తిరుగుండదని అభిమానులు ఆశించారు. కానీ, లీగ్ దశ చివరి మ్యాచ్‌లో అనుకోని గాయం ప్రతీక తొలి వరల్డ్ కప్ ఆశలను ఆవిరి చేసేసింది. ఇప్పుడు టేబుల్ టాపర్ ఆస్ట్రేలియాతో గురువారం సెమీఫైనల్ పోరులో మంధానకు జోడీగా ఇన్నింగ్స్ ఆరంభించేందుకు ఎవరిని పంపాలి? అనేది భారత కోచ్, కెప్టెన్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. బంగ్లాపై ఫర్వాలేదనిపించిన అమన్‌జోత్‌నే కొనసాగించాలా? పంపాలా? అనే విషయంపై గురువారంకల్లా స్పష్టత రానుంది.

# ఐసీయూ నుంచి వార్డుకు నిలకడగానే అయ్యర్ ఆరోగ్యం



సిడ్నీ వన్డేలో క్యాచ్ అందుకునే క్రమంలో గాయపడిన శ్రేయస్ అయ్యర్ కోలుకుంటున్నాడు. రెండు రోజులుగా వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్న అయ్యర్‌ను.. సోమవారం ఐసీయూ నుంచి స్పెషల్ వార్డుకు మార్చారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉందని డాక్టర్లు చెప్పారు. అయితే.. అస్పత్రిలోనే మరో రెండు మూడు రోజులు ఉండాల్సి వస్తుందని తెలిపారు. వైస్ కెప్టెన్ అయిన అయ్యర్.. పూర్తిగా కోలుకునేందుకు మూడు వారాలకు పైగా సమయం పట్టనుందని సమాచారం.'మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ.. క్యాచ్ అందుకుంటున్న సమయంలో అయ్యర్‌కు గాయమైంది. ఎడమవైపు పొత్తకడుపు కింది భాగంలో అతడి మోచేయి బలంగా తాకింది. దాంతో.. నొప్పితో విలవిల్లాడిన అతడిని ఫిజియో పరీక్షించారు. అయినా అయ్యర్ ఇబ్బందిపడుతూనే ఉండడంతో ఆసల్యం చేయకుండా ఆస్పత్రిలో చేర్పించారు. స్కానింగ్ పరీక్షల్లో అతడికి ప్లీహం భాగంలో గాయం అయినట్టు గుర్తించాం. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉంది. వేగంగా కోలుకుంటున్నాడు. బీసీసీఐ వైద్యబృందం అయ్యర్ అరోగ్యాన్ని అనుక్షణం పర్యవేక్షిస్తోంది. అతడి ఆరోగ్యంలో రోజూవారీ పురోగతిని గమనించేందుకు టీమిండియా డాక్టర్ సిడ్నీలోనే ఉండనున్నాడు' అని బీసీసీఐ ఒక ప్రకనటలో వెల్లడించింది. అంతేకాదు అయ్యర్‌కు అండగా కొందరు స్నేహితులు ఉన్నారని.. వీసా ప్రక్రియ పూర్తికాగానే అతడి కుటుంబసభ్యులు కూడా సిడ్నీ చేరుకుంటారని బీసీసీఐ తెలిపింది.మూడో వన్డేలో హర్షిత్ రానా ఓవర్లో అలెక్స్ క్యారీ థర్డ్‌మ్యాన్ దిశలో కొట్టిన బంతిని అయ్యర్ డైవ్ చేస్తూ అందుకున్నాడు. సూపర్ క్యాచ్ పట్టిన అతడు.. ఆ తర్వాత ఎడమవైపు పక్కటెముల నొప్పితో విలవిల్లాడాడు. దాంతో, ఫీజియో వచ్చి పరీక్షించాడు.. అయినా ఉపశమనంగా లేకపోవడంతో అయ్యర్ బాధపడుతూనే డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయాడు. అతడికి స్కానింగ్ పరీక్షలు జరిపిన వైద్యలు.. పెద్ద ప్రమాదమేమీ లేదని తేల్చడంతో భారత మేనేజ్‌మెంట్, అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు. నవంబర్ ఆఖర్లో దక్షిణాఫ్రికాతో జరుగబోయే మూడు వన్డేల సిరీస్ లోపు అయ్యర్ కోలుకునే అవకాశముంది. స్వదేశంలో నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6వ తేదీన సఫారీ టీమ్‌తో టీమిండియా తలపడనుంది.

# పృథ్వీ షా విధ్వంసం

మహారాష్ట్ర తరఫున తన తొలి రంజీ ట్రోఫీ ఆడుతున్న పృథ్వీ షాఈ సీజన్‌లో రెండో మ్యాచ్‌లోనే విధ్వంసం సృష్టించాడు. ఓపెనర్‌గా వచ్చి కేవలం 141 బంతుల్లోనే డబుల్ సెంచరీ చేసి అదరగొట్టాడు. ఛండీగఢ్‌పై వారి సొంత మైదానంలోనే 29 ఫోర్లు, ఐదు సిక్సర్లతో 222 పరుగులతో తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. మహారాష్ట్ర తరఫున షా చేసిన ఫస్ట్ క్లాస్ సెంచరీ ఇదే. గతంలో పృథ్వీ షా ముంబై తరఫున ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. కానీ ఆ జట్టు అతడిని తొలగించడంతో మహారాష్ట్రలో చేరాడు.రంజీ ట్రోఫీలోని మొదటి మ్యాచ్‌లో షా నిరాశపరిచాడు. ఆ తర్వాత ఛండీగఢ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం ఎనిమిది పరుగులే చేశాడు. ఫామ్‌లోకి వచ్చిన షా రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా రాణించాడు. తన బ్యాట్‌తో బౌలర్లకు చెమటలు పట్టించాడు. నిషాంక్ బిర్లా, సైని, రాజ్ అంగద్, విష వంటి స్టార్ బౌలర్లు కూడా షా ముందు విఫలమయ్యారు. ఒకానొక దశలో పృథ్వీ షా 300 స్కోర్‌ను అందుకుంటాడనే అంతా భావించారు. కానీ అర్జున ఆజాద్ వేసిన బంతికి షా ఔట్ అయి పెవిలియన్ చేరాడు.ఈ డబుల్ సెంచరీ పృథ్వీ షాకు చాలా ప్రత్యేకమైంది. రంజీ ట్రోఫీలో ఇదే




అతడి వేగవంతమైన డబుల్ సెంచరీ. మహారాష్ట్ర తరఫున ఇప్పటికి వరకు ఒక్కరు కూడా డబుల్ సెంచరీ చేసిన రికార్డులు లేవు. అయితే ఈ ఇన్నింగ్స్ తర్వాత పృథ్వీ షా త్వరలోనే టీమిండియాలోకి పునరాగమనం చేసే అవకాశాలు లేకపోలేదని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

# భారత క్రీడాకారిణి ఆత్మహత్య



అంతర్జాతీయ జుజిట్సు క్రీడాకారిణి , మార్షల్ ఆర్ట్స్ కోచ్ రోహిణి కలాం ఆత్మహత్య చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె వయసు 35. మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో తన నివాసంలో ఆదివారం ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. గుర్తించిన రోహిణి సోదరి రోషిణి వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు.ఆదివారం ఉదయం రోహిణి బాగానే ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. టిఫిన్ చేసిన తర్వాత ఓ ఫోన్ కాల్ వచ్చిందని.. ఆ తర్వాత గదిలోకి వెళ్లిందని చెప్పారు. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చి చూడగా.. గదిలో ఉరేసుకొని కనిపించింది. ఆత్మహత్యకు గల కారణాలు స్పష్టంగా తెలియలేదు. ఎలాంటి సూసైడ్ నోట్ కూడా లభించలేదు. అయితే, వర్క్‌ప్లేస్‌లో వేధింపులే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోహిణి.. అష్టాలోని ఒక ప్రైవేట్ స్కూల్‌లో మార్షల్ ఆర్ట్స్ కోచ్‌గా పనిచేస్తున్నారు

# ప్రతినెలా రూ.20 వేలు వడ్డీ ఇచ్చే పోస్టాఫీస్ స్కీమ్! అస్సలు మిస్ చేసుకోవద్దు!




పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్స్ లో చాలా రకాల ఆప్షన్లు ఉన్నాయి. వీటిలో పిల్లల నుండి వృద్ధుల వరకూ.. హౌజ్ వైఫ్స్ నుంచి ఎంప్లాయిస్ వరకూ అందరికీ సూట్ అయ్యేలా రకరకాల స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి. అయితే వీటిలో పోస్టాఫీస్ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ గురించి చాలామందికి తెలియదు. ఇందులో కొంత పెట్టుబడి పెట్టడం ద్వారా రిటైర్ అయిన తర్వాత నెలకు రూ.20 వేల వరకూ ఆదాయం పొందొచ్చు. ఈ స్కీమ్ గురించిన ఫుల్ డీటెయిల్స్ లోకి వెళ్తే.స్కీమ్ డీటెయిల్స్‌రిటైర్మెంట్ తర్వాత మీకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పోస్టాఫీస్ సీనియర్ సిటిజన్ స్కీమ్ ఉపయోగపడుతుంది. ఇందులో ఒకేసారి పెట్టుబడి పెట్టడం ద్వారా కొన్నేళ్ల వరకూ స్థిరంగా నెలవారీ ఆదాయం పొందే వీలుంటుంది. ఈ స్కీమ్ పై ఏడాదికి 8.2% వడ్డీ పొందొచ్చు. ఇది బ్యాంకులు అందించే ఫిక్స్డ్ డిపాజిట్ల వడ్డీ రేటు కంటే ఎక్కువ. అలాగే ఈ స్కీమ్ లో పెట్టే పెట్టుబడులపై ప్రభుత్వం సెక్షన్ 80%జ% కింద రూ. 1.5 లక్షల వరకు ట్యాక్స్ బెనిఫిట్స్ ను అందిస్తుంది.ఎలిజిబిలిటపోస్టాఫీస్ సీనియర్ సిటిజన్ స్కీమ్ కేవలం 60 ఏళ్లు దాటిన వారికే వర్తిస్తుంది. అలాగే గవర్నమెంట్ జాబ్ నుంచి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని 55 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు, డిఫెన్స్ రంగంలో పని చేసి రిటైర్ అయిన 50 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్న వారు కూడా ఈ స్కీమ్ కు అర్హులే.ఆదాయం ఇలా.ఇకపోతే ఈ స్కీమ్ మెచూరిటీ కాలం 5 సంవత్సరాలు. ఈ స్కీమ్ లో ఒకేసారి పెట్టుబడి పెట్టాలి. ఉదాహరణకు మీరు ఈ స్కీమ్ లో 30 లక్షలు పెట్టుబడి పెడితే 8.2% వడ్డీ కింద ఏడాదికి రూ. 2.46 లక్షలు వస్తుంది. అంటే నెలకు రూ. 20,500. ఈ స్కీమ్ అకౌంట్ ఓపెన్ చేయడం కోసం దగ్గరలోని ఏదైనా పోస్టాఫీస్‌కు వెళ్లొచ్చు లేదా ఆన్‌లైన్‌లో కూడా ఓపెన్ చేయొచ్చు. అలాగే ఈ స్కీమ్‌కు సంబంధించి కొన్ని కండిషన్స్ కూడా ఉన్నాయి. వాటిని పూర్తిగా చదివి తెలుసుకున్నాకే అకౌంట్ ఓపెన్ చేస్తే మంచిది.

# గోల్డ్ సిల్వర్ స్టాక్ మార్కెట్ ఎందులో ఇన్వెస్ట్ చేస్తే బెటర్! ఇలా తెలుసుకోండి




ఈ రోజుల్లో చాలామందికి ఆర్థిక పరమైన అవగాహన పెరుగుతోంది. చాలామంది నెలవారీ జీతంలో కొంత ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారు. అయితే ఈ ఇన్వెస్ట్‌మెంట్ ఎందులో పెట్టాలి అన్నదే సమస్య. ప్రస్తుతం పెట్టుబడులు పెట్టడానికి బంగారం, వెండి, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్.. ఇలా పలు ఆప్షన్స్ ఉన్నాయి. ఈ మూడింటిలోనూ డబ్బు సంపాదించే అవకాశం ఉంది. అయితే ఒక్కో దాంట్లో ఒక్కో రకమైన రిస్క్ ఉంటుంది. మీ ఆలోచనా విధానాన్ని బట్టి ఒక్కోక్కరికి ఒక్కోరకమైన పెట్టుబడి విధానం సూట్ అవుతుంది. అది ఎలా చెక్ చేసుకోవాలంటే.గోల్డ్/సిల్వర్ ఎవరికంటే.బంగారం, వెండి పెట్టుబడులను ఎప్పుడూ సేఫ్ ఆప్షన్ గా చెప్పుకోవచ్చు. ఇవి స్థిరమైన ఆదాయాన్ని ఇస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉండే పరిస్థితులను బట్టి వీటి ధరలు మారుతుంటాయి. కానీ, లాంగ్ టర్మ్ లో మాత్రం స్థిరమైన పెరుగుదల ఉంటుంది. మీరు సేఫ్టీకి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇచ్చేవారైతే బంగారం లేదా వెండిలో పెట్టుబడి పెట్టొచ్చు. దీనికోసం డిజిటల్ గోల్డ్ లేదా గోల్డ్/సిల్వర్ ఈటీఎఫ్‌లను కొనుగోలు చేయొచ్చు.స్టాక్ మార్కెట్ ఎవరికంటే.ఇకపోతే స్టాక్ మార్కెట్ అనేది రిస్క్‌తో కూడుకున్నది. కానీ, బంగారం వెండితో పోలిస్తే ఎక్కువ రాబడిని ఇస్తుంది. అయితే ఇది కూడా దేశకాల పరిస్థితులకు అనుగుణంగా మారుతుంది. కాస్త రిస్క్ తీసుకున్నా పర్లేదు మంచి లాభాలు రావాలి అని అనుకునేవాళ్లు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ లేదా నేరుగా స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్ట్ చేయొచ్చు. మార్కెట్ బాగుంటే ఇవి సగటున 10 నుంచి 12 శాతం రిటర్న్స్ ఇస్తాయి. అయితే వీటిలో పెట్టుబడి పెట్టేముందు డాక్యుమెంట్లు క్షుణ్ణంగా చదవాలి. మీకు నమ్మకమున్న ఫైనాన్షియల్ అడ్వైజర్ సలహా పాటించాలి.

# నవంబర్ 1 నుంచి బ్యాంక్ రూల్స్ మారుతున్నాయి తెలుసుకోకపోతే నష్టపోతారు




బ్యాంకులకు సంబంధించి కొన్ని నియమాలను సవరిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇటీవల కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్పులు నవంబర్ 1, 2025 నుండి అమల్లోకి వస్తాయి. ఇకపై కస్టమర్లకు వారి డిపాజిట్లపై ఎక్కువ కంట్రోల్ కలిగి ఉంటారు. అలాగే కస్టమర్లు తమ డబ్బు లేదా లాకర్లలో ఉంచిన ఆస్తులను ఎవరు స్వీకరించాలో నిర్ణయించుకోవచ్చు. వీటి గురించిన మరిన్ని వివరాల్లోకి వెళ్తే.నాలుగు నామినేషన్లునవంబర్ 1, 2025 నుండి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనల ప్రకారం, కస్టమర్లు ఇప్పుడు ఒకరి కంటే ఎక్కువ మందిని నామినేట్ చేయవచ్చు. అకౌంట్ లేదా సేఫ్టీ లాకర్లలోని ఆస్తుల కోసం ఒకేసారి నలుగురిని నామినేట్ చేయవచ్చు. లేదా సీక్వెన్షియల్ ఆర్డర్ లో కూడా నామినీలను ఎంచుకోవచ్చు. అంతేకాదు నామినీల్లో ఎవరికి ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకోవచ్చునామినేషన్ రూల్స్‌కస్టమర్లు వారి డిపాజిట్ ఖాతాలకు ఒకేసారి నలుగురు నామినీలకు యాడ్ చేసుకోవచ్చు లేదా వరుస విధానంలో నామినీలను ఎంచుకోవచ్చు. అలాగే వారికి వాటా కూడా కేటాయించొచ్చు. సేఫ్టీ లాకర్ల విషయానికొస్తే వరుస విధానంలో నామినేషన్లు అనుమతించబడతాయి. అంటే మొదటి నామినీ తర్వాత రెండవ నామినీకి ఆ తర్వాత మూడవ నామినీ.. ఇలా మాత్రమే ఆస్తి పంపిణీ చేయబడుతుంది. ఈ సీక్వెన్షియల్ నామినేషన్ కింద గరిష్టంగా నలుగురు నామినీలను నియమించుకోవచ్చు. మొదటి నామినీ మరణిస్తే, తదుపరి నామినీ యాక్టివ్ అవుతారు.ప్రయోజనాలు ఇవే.బ్యాంకింగ్ రంగంలో పారదర్శకతకు పెంచడం కోసమే ఈ మార్పులు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నామినేషన్ నియమాలు అన్ని బ్యాంకులకు ఒకే విధంగా వర్తిస్తాయి. నామినేషన్ ప్రక్రియ కోసం అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రాసెస్ .. త్వరలోనే జారీ చేయబడుతుంది. ఇకపోతే నామినేషన్ సౌకర్యం వ్యక్తిగత ఖాతాలకు మాత్రమే వర్తిస్తుంది, అంటే సింగిల్ లేదా జాయింట్ అకౌంట్లకు ఈ నామినేషన్ రూల్ వర్తించదు.

# ఇండియాలో టాప్-5 బెస్ట్




బడ్జెట్ లో కోసం చూస్తున్నవాళ్లకు డీజిల్ లు మంచి ఆప్షన్స్ అని చెప్పొచ్చు. పెట్రోల్ తో పోలిస్తే డీజిల్ ధరలు తక్కువగా ఉండడమే కాకుండా డీజిల్ కార్లు ఎక్కువ మైలేజీ కూడా ఇస్తాయి. అంతేకాదు డీజిల్ ఇంజిన్లు ఎక్కువ పవర్, టార్క్ ను జనరేట్ చేస్తాయి. మనదేశంలో రూ.10 లక్షల లోపు మంచి లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధరలు, ఇంజన్ స్పెసిఫికేషన్స్ వంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. మహీంద్రా బొలెరోమహీంద్రా బొలెరో భారతదేశంలో అత్యంత చౌకైన డీజిల్ అని చెప్పొచ్చు. దీని ఎక్స్-షోరూమ్ ధరలు రూ. 7.99 లక్షల నుండి ప్రారంభమవు తాయి. కంపెనీ ఇటీవల బొలెరోను కొత్త డిజైన్, ఫీచర్లతో అప్‌గ్రేడ్ చేసింది. ఈ 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్, 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో వస్తుంది.మహీంద్రా బొలెరో నియోఇది బొలెరో యొక్క ప్రీమియం వెర్షన్. ధర రూ. 8.49 లక్షల నుండి ప్రారంభమవుతుంది. బొలెరో నియో కూడా 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. అయితే పవర్ అవుట్ పుట్ కొంచెం ఎక్కువ. అలాగే బొలెరోతో పోలిస్తే.. బొలెరో నియో ఇంటీరియర్ మరింత ప్రీమియంగా కనిపిస్తుంది.ఇది మహీంద్రా యొక్క సరికొత్త కాంపాక్ట్ దీని ధరలు రూ. 8.95 లక్షల నుంచి మొదలవుతాయి. ఇది 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ తో వస్తుంది. అలాగే ఇందులో ఆటో ట్రాన్స్‌మిషన్ ఆప్షన్ కూడా ఉంది. దీని సైజు చిన్నగా ఉంటుంది. స్పోర్టీ డిజన్ తో వస్తుంది.కియా సోనెట్కియా సోనెట్ ధర రూ. 8.98 లక్షల నుంచి మొదలవుతుంది.టాటా నెక్సాన్టాటా నెక్సాన్ భారత మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్నలలో ఒకటి. ధరలు రూ. 9.01 లక్షల నుండి

## మాస్ జాతర ప్రీ రిలీజ్ ఈవెంట్ టైం ఫిక్స్ గెస్ట్‌గా రానున్న కోలీవుడ్ స్టార్ హీరో



మాస్ మహారాజా రవితేజ అభిమానులకు ఇది డబుల్ ధమాకా టైమ్. ఆయన నటించిన 'మాస్ జాతర సినిమా విడుదలకు సిద్ధమవుతుండగా, ప్రమోషన్ కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో భారీ ఎత్తున ప్రీ రిలీజ్ వేడుక ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి కోలీవుడ్ స్టార్ హీరో సూర్య గెస్ట్‌గా రాబోతున్నారు. ఈ విషయాన్ని కొద్ది సేపటి క్రితం అఫీషియల్‌గా ప్రకటించారు. 'మాస్ జాతర' ప్రీ రిలీజ్ వేడుక అక్టోబర్ 28న (మంగళవారం) హైదరాబాద్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్లో జరగనుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సూర్య రాబోతుండడం, రవితేజ–సూర్య ఒకే స్టేజ్‌పై కనిపించనుండడంతో ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. "మాస్ మీట్స్ క్లాస్" అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల చేయాలని ప్లాన్ ఉంది. అయితే ఒకరోజు ముందే (30న రాత్రి) ప్రీమియర్స్ వేసే అవకాశం కూడా పరిశీలిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. 'మాస్ జాతర' రవితేజ కెరీర్‌లో 75వ చిత్రం, కాబట్టి సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'సామజవరగమన', 'వాల్తేరు వీరయ్య' చిత్రాలకు రచయితగా పని చేసిన భాను భోగవరపు ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించగా, సంగీతం భీమ్స్ సిసిరోలియో అందించారు. 'ధమాకా' తర్వాత రవితేజ%–%శ్రీలీల%–%భీమ్స్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన పాటలతో మాస్ ఫ్యాన్స్‌లో భారీ బజ్ క్రియేట్ చేసింది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకకి సూర్య హాజరుకానున్నాడన్న వార్తతో రెండు ఇండస్ట్రీల ఫ్యాన్స్ కూడా ఉత్సాహంగా ఉన్నారు. రవితేజ ఎనర్జీకి, సూర్య క్లాస్ ప్రెజెన్స్ కలిస్తే ఈ ఈవెంట్ టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్‌లోనూ వైరల్ కావడం ఖాయం.

## మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబోలో మరో బ్లాక్‌బస్టర్ రాబోతోంది






మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఆయన లైన్‌లో ఉన్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో ఒకటి దర్శకుడు బాబీ కొల్లి (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం. చిరు జన్మదినం సందర్భంగా ఈ సినిమాను ప్రకటించడంతో మెగా ఫ్యాన్స్‌లో భారీ ఎగ్జైట్‌మెంట్ నెలకొంది. 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం మరో సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ "బ్లడీ బెంచ్‌మార్క్ సెట్ చేసిన బ్లేడ్" అనే ట్యాగ్‌లైన్‌తో మెగా మాస్ హిస్టీరియాను పెంచింది. రక్తంతో తడిసిన చిలుక ఆకారం, గొడ్డలి డిజైన్ చూసి ఇది రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇక ఈ సినిమాలో చిరంజీవితో పాటు మరో స్టార్ హీరో కూడా కీలక పాత్రలో నటించబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ ఈ సినిమాలో భాగమవుతున్నాడని తమిళ వర్గాలు పేర్కొన్నాయి. ఇది కేవలం గెస్ట్ రోల్ కాదు, ఫుల్ లెంగ్త్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని టాక్. చిరు %–% కార్తీ స్క్రీన్ షేర్ చేస్తారన్న ఈ వార్త మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. గతంలో నాగార్జునతో కలిసి ఊపిరి చిత్రంలో నటించిన కార్తీకి తెలుగు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. ఇప్పుడు చిరుతో కలిసి నటిస్తే అది మరో మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. 'చిరు%–%బాబీ 2' చిత్రాన్ని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాతలు వెంకట్ కె. నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ–ప్రొడక్షన్ దశలో ఉంది. మలయాళ బ్యూటీ మాళవికా మోహనన్ హీరోయిన్‌గా నటిస్తారని వార్తలు వస్తున్నాయి. ఇక బాలీవుడ్ యాక్టర్–డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారని టాక్. సంగీతాన్ని ఎస్. థమన్ అందించనున్నారు. ఇటీవలే ఆయన ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ధృవీకరించారు. 'మెగా 158' చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేసేలా షూటింగ్ షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటుల జాబితా అధికారికంగా వెల్లడించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. మెగాస్టార్ మాస్ యాక్షన్‌తో మరోసారి బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించేందుకు సిద్ధమయ్యారు.

## 9 ఏళ్లలో 4 భాషల్లో 25 సినిమాలు



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో 9 ఏళ్ల జర్నీ పూర్తి చేసుకుంది. 9 ఏళ్ల కెరీర్ లో నాలుగు భాషల్లో మొత్తం 25 మూవీస్ లో నటించింది రశ్మిక. ఈ సినిమాల్లో హిట్స్, సూపర్ హిట్స్, బ్లాక్ బస్టర్స్ తో పాటు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాసిన సినిమాలు ఎన్నో ఉండటం విశేషం. హీరోయిన్స్ ప్రాంతీయంగా పేరు తెచ్చుకోవడం చూస్తుంటాం కానీ పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలు సాధిస్తూ తన స్టార్ డమ్ క్రేజ్ చూపిస్తోంది రశ్మిక. అందం, నటన, ఆకర్షణతో దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. మరో హీరోయిన్ కు లేనంత క్రేజ్ ను సొంతం చేసుకుంటోంది రష్మిక. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. ఒక్క రోజులోనే వరుస సినిమా చిత్రీకరణలలో పాల్గొంటుంది. హిందీ, తెలుగు సినిమా ప్రపంచంలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తుంది. వెయ్యి కోట్ల రూపాయల సినిమాలను అలవోకగా అందుకుంటూ ఇండియన్ సినిమా క్వీన్ గా మారింది. రష్మిక నటించిన పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, థామా చిత్రాలు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాశాయి. అయితే బాక్సాఫీస్ నెంబర్స్ కంటే ప్రేక్షకుల ప్రేమే తనకు ముఖ్యమని చెబుతుంటుంది రష్మిక మందన్న. ఈ అందాలతార తన విజయాలను కొనసాగిస్తూ మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోంది. రష్మిక నటించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా రిలీజ్ చేసిన ఈ సినిమా ట్రైలర్ లో రష్మిక పర్ ఫార్మెన్స్ మెస్మరైజ్ చేస్తోంది. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా రష్మిక కెరీర్ లో మరో మైల్ స్టోన్ కాబోతోందనే ప్రెడిక్షన్స్ ట్రైలర్ సక్సెస్ తో ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం ది గర్ల్ ఫ్రెండ్ మూవీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటుంది. ఇటీవలే థామా సినిమాతో హిందీలో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటించగా.. మరోసారి తనదైన నటనతో అలరించింది ఈ బ్యూటీ. ఇక ఇప్పుడు ది గర్ల్ ఫ్రెండ్ మూవీతో అడియన్స్ ముందుకు రాను

## మిరాయ్ భామ మెరుపులు



రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ క్రేజీ ఆఫర్స్ అందుకుంటుంది ఈ వయ్యారి భామ. ఇటీవలే బస్టర్ అందుకుంది కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ క్రేజీ ఆఫర్స్ అందుకుంటుంది ఈ వయ్యారి భామ. ఇటీవలే బస్టర్ అందుకుంది తేజ సజ్జ నటించిన మిరాయ్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. మిరాయ్ సినిమా తర్వాత ఈ చిన్నదాని క్రేజ్ మారిపోయింది. ఇక ఇప్పుడు వరుస ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతుంది ఈ చిన్నది. అలాగే మెగా హీరో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబోలో రాబోతున్న కొరియన్ డ్యాక్ డ్రాప్ హారర్ కామెడీ మూవీలోనూ ఈ అమ్మడు ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. తేజ సజ్జ నటించిన మిరాయ్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. మిరాయ్ సినిమా తర్వాత ఈ చిన్నదాని క్రేజ్ మారిపోయింది. ఇక ఇప్పుడు వరుస ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతుంది ఈ చిన్నది. అలాగే మెగా హీరో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబోలో రాబోతున్న కొరియన్ డ్యాక్ డ్రాప్ హారర్ కామెడీగోపీచంద్ హీరోగా సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్నసినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది రితిక నాయక్. ఇలా వరుస ప్రాజెక్ట్స్ తో ఈ చిన్నది దూసుకుపోతుంది. రితికా నాయక్

## రూటు మార్చిన గోపిచంద్



మాచో స్టార్ గోపీచంద్ చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్నాడు. వరుసగా సినిమాలు చేస్తున్నా కూడా ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోతున్నాడు. ప్రస్తుతం తన ప్రెస్టీజియస్ హిస్టా రికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చగోపీచం ద్33లో నటిస్తున్నారు. విజనరీ డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పణలో ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే నాలుగు షెడ్యూల్‌లు, 55 రోజుల షూటింగ్‌ను పూర్తి చేసుకు ంది. ప్రస్తుతం హీరో గోపిచంద్‌తో పాటు ప్రధాన తారాగణంపై వెంకట్ మాస్టర్ కొరియోగ్రఫీలో ఓ భారీ ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేస్తున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాలో మెయిన్ హైలైట్‌గా నిలుస్తుంది. ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. ఇప్పటికే గోపిచంద్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ పోస్టర్, గ్లింప్స్ వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. యోధుడిలా కనిపించిన గోపిచంద్ తన పాత్రలోని ఇంటెన్స్ ని ప్రజెంట్ చేశారు. ఇక హీరోయిన్స్ సర్దుకోవాల్సిందే..! ఇండస్ట్రీకి కొత్త బ్యూటీ దొరికేసింది మావ.!! విభిన్న మైన కథలతో, సాంకేతిక నైపుణ్యంతో ప్రత్యేక గుర్తి ంపు తెచ్చుకున్న సంకల్ప్ రెడ్డి, ఈ చిత్రంతో భారత చరిత్రలోని ప్రాముఖ్యమైన అధ్యాయాన్ని వెండితె రపైకి తెస్తున్నారు. అద్భుతమైన ఎమోషన్స్, విజువల్ గ్రాండ్యూర్ తో ప్రేక్షకులకు ఒక వినూత్న అనుభూతి ని అందించబోతున్నారు. గోపిచంద్ తన కెరీర్‌లో ఎన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపించబో తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. సౌందర్ రాజన్ కెమెరామ్యాన్ కాగా అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాతో గోపీచంద్ పక్క హిట్ కొట్టడం ఖాయం అని అంటున్నారు అభిమానులు

## పచ్చళ్ల పాపకు ఊహించని షాక్



బిగ్‌బాస్ హౌస్ లో ఎప్పుడేం జరుగుతుందో ఊహించడం కష్టమే. ఒక్కో కంటెస్టెంట్ స్ట్రాటజీ, గేమ్ , మాట తీరు ఒక్కో విధంగా ఉంటుంది. హౌస్ లోకి వెళ్లకముందు పాజిటివ్ ఫాలోయింగ్ ఉన్నవారు చివరకు నెగిటివిటీతో బయటకు వచ్చిన సందర్భాలు బోలేడు. కొన్నిసార్లు ఊహించని కంటెస్టెంట్స్ ఎలిమినేట్ అవుతుంటారు. మరికొన్ని సార్లు ఓటింగ్ తక్కువ వచ్చిన కంటెస్టెంట్స్ సైతం హౌస్ లో చివరి వరకు నెట్టుకోస్తాడు బి?గ్?బాస్. ఇక ఇప్పటివరకు సీజన్ 9లో ఊహించిన ఎలిమినేషన్స్ జరిగినప్పటికీ.. శ్రీజ దమ్మును అనుహ్యంగా బయటకు పంపించారు. దీంతో ఆమెది అన్ ఫెయిర్ ఎలిమినేషన్ అని.. ఎలాగైనా శ్రీజ రీఎంట్రీ ఉండాలంటూ డిమాండ్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ఇప్పుడు మరో ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. ఇప్పటికే ఆదివారం ఎపిసోడ్ షూటింగ్ కంప్లీట్ అయిటన్లుగా తెలుస్తోంది. ఇక ముందు నుంచి ఊహించనట్లే హౌస్ నుంచి పచ్చళ్ల పాప అలియాస్ రమ్య మోక్ష ఎలిమినేట్ అయినట్లు టాక్. వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన రమ్య మోక్ష.. ఫుల్ నెగిటివిటీతో హౌస్ లోకి అడుగుపెట్టింది. ఇక రావడంతోనే తనూజను అటాక్ చేసింది. ఆమె పర్సనల్ విషయాల గురించి మాట్లాడుతూ.. బ్యాక్ బిచింగ్ చేస్తూ నెగిటివిటీని మూట గట్టుకుంది. అబ్బాయిలతో ఫిజికల్ టాస్కులలో గట్టిగానే పోటీపడుతున్నప్పటికీ ఆమె నోటి దురుసు కారణంగా విపరీతమైన నెగిటివిటీ వచ్చింది. తనూజ, కళ్యాణ్ రిలేషన్ గురించి అనవసర వ్యాఖ్యలు చేయడం.. ఇతర కంటెస్టెంట్స్ దగ్గర అటిట్యూడ్ చేయడం ఆమెకు మైనస్ అయ్యాయి. ఈ వారం నామినేషన్లలో రీతూ, సాయి శ్రీనివాస్, దివ్య, తనూజ, సంజన, కళ్యాణ్ ఉండగా.. వీరిలో సాయి శ్రీనివాస్, రమ్యకు తప్పితే మిగతా అందరికి మంచి ఓటింగ్ వచ్చింది. అయితే రమ్య నోటి దురుసుతో చిరాకు పడిన అడియన్స్ ఆమెను ఎలాగైనా బయటకు పంపించాలని సాయి శ్రీనివాస్ కు ఓటింగ్ గుద్దిపడేశారు. రమ్య డేంజర్ జోన్ లోకి వచ్చేసింది. ఇక ఇప్పుడు రమ్య మోక్ష ఎలిమినేట్ అయ్యింది. ఈవారం డబుల్ ఎలిమినేషన్ అయిన సంగతి తెలిసిందే. టైఫాయిడ్, డెంగ్యూ, జ్వరంతో బాధపడుతున్న ఆయేషా.. స్వయంగా హౌస్ నుంచి బయటడకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు రమ్య మోక్ష ఎలిమినేట్ అయ్యింది. అయితే ఇప్పుడు వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈవారం ఎలిమినేట్ అయిన కంటెస్టెంట్స్ తిరిగి రీఎంట్రీ


**Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com**